

## రంజాన్ వేళలు

ఇఫ్తార్
సా॥ 06 : 32

సహర్
ఉ॥ 05 : 08

## నయనానందకరం
## శ్రీ లక్ష్మీనరసింహుని పరిణయోత్సవం

తిలకించి తరించిన భక్తజన సందోహం
మొదటి రోజే ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు



16లో...


# నల్లగొండ వార్త





నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 19, మార్చి 2024 16 పేజీలు




ప్రారంభం అయిన ఓటర్ల నమోదు ప్రక్రియ

కోడ్ ఉల్లంఘిస్తే కొరడా | చెక్‌పోస్టుల ఏర్పాటు

# పెరగనున్న ఓటర్లు

ప్రభాతవార్త, సూర్యాపేట : కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల నమోదుకు మరో అవకాశం ఇవ్వడంతో ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఓటర్ల నమోదు ప్రక్రియ ప్రారంభం అయ్యింది. ఈ మేరకు ఆయా గ్రామాల్లో రెవెన్యూ సిబ్బంది బీఎల్‌వోలు, ఓటర్ల నమోదుకు సంబంధించి అవగాహన కల్పిస్తున్నారు. ఏప్రిల్ 15 వరకు ఓటర్ల నమోదుకు ఎన్నికల సంఘం అవకాశం ఇచ్చింది. ఆ తరువాత ఓటర్ల తుది జాబితాను విడుదల చేయనున్నారు. దీంతో ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఓటర్లు పెరగనున్నారు. ఫిబ్రవరి 8న ఎన్నికల సంఘం ఓటర్ల తుది జాబితా విడుదల చేసింది. సదరు జాబితా ప్రకారం ఉమ్మడి నల్గొండ జిల్లాల్లో 12 నియోజకవర్గాల్లో 29,20,119 మంది ఓటర్లు నమోదు అయ్యారు. అందుకు సంబంధించి వివరాలను ఆయా జిల్లా కలెక్టర్‌లు ఓటర్ల తుది జాబితాను విడుదల చేశారు. తిరిగి ఓటు నమోదుకు ఏప్రిల్ 15 వరకు అవకాశం ఇవ్వడంతో ఓటర్ల సంఖ్య పెరగనుంది. 2వ పేజీలో...





ప్రశాంతంగా ప్రారంభమైన

# 'పది' పరీక్షలు

- పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్
- పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలి

ప్రభాతవార్త, సూర్యాపేట : జిల్లాలో 10వ తరగతి వార్షిక పరీక్షలు సోమవారం ప్రారంభం అయ్యాయి. తెలుగు పరీక్షను ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించారు. జిల్లాలో 65 పరీక్ష కేంద్రాల్లో రెగ్యులర్ విద్యార్థులు 11,946 మందికి గాను 11,904 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా .. 39 మంది గైర్హాజరు అయ్యినట్లు జిల్లా విద్యాశాఖాధికారి అశోక్ తెలిపారు. ఒక్కసారి ఫెయిల్ అయిన విద్యార్థులు 18 మందికి గాను 17 మంది పరీక్షకు హాజరు కాగా .. ఒక్కరు గైర్హాజరు అయినట్లు తెలిపారు.

2లో...

# అందని వేతనాలు

అర్ధాకలితో అలమటిస్తున్న చిరుద్యోగులు
చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం

గుండాల, ప్రభాతవార్త : నెలల తరబడి వేతనాలు అందకపోతుండడంతో చిరుద్యోగులు అర్ధాకలితో అలమటిస్తున్నారు. దినం పనిచేస్తే పూట గడవని చిరు ఉద్యోగులు వేతనాలు అందక పడరాని పాట్లు పడుతున్నా కనికరం చూపే నాధుడే కరువయ్యాడు. ప్రధానంగా ఉపాధి హామీ పథకంలో ప్రధానంగా 66 మంది టెక్నికల్ అసిస్టెంట్‌లు, 15 మంది ఏపీవోలు, 265 మంది ఫీల్డ్ అసిస్టెంట్‌లు, 38 మంది కంప్యూటర్ ఆపరేటర్‌లతో పాటు 9 మంది ఔట్‌సోర్సింగ్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. గత మూడు మాసాలుగా వేతనాలు లేకపోవడంతో దొరికిన చోటల్లే అప్పు, సప్పు చేసి ఈ ఉపాధి హామీ సిబ్బంది కుటుంబభారాన్ని నెట్టుకొస్తున్నారు.



2లో...

షెడ్యూల్ విడుదలైన

# ఖరారు కానీ అభ్యర్థులు

అభ్యర్థులను ఖరారు చేయని కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు
బలమైన నేతల కోసం అన్వేషణ
నియోజకవర్గాల్లో ప్రచారంలో దూసుకుపోతున్న కమలదళం



భువనగిరి, ప్రభాతవార్త : ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ శనివారం విడుదల అయ్యింది. భువనగిరి పార్లమెంట్ స్థానానికి ఇప్పటి వరకు బీజేపీ అభ్యర్థిగా బూర నర్సయ్యగౌడ్‌ను ప్రకటించారు. దీంతో ఆ పార్టీ శ్రేణులు ప్రచారంలో దూసుకుపోతున్నట్లు కనిపించింది. ఎంపీ అభ్యర్థిగా ఉన్న బూర నర్సయ్యగౌడ్ సైతం ఇప్పటికే పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మండలాల్లో ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఇదిలా ఉండగా ఎన్నికల గడువు సమీపిస్తున్నా నేటికి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలు తమ అభ్యర్థులను ప్రకటించకపోతుండడంతో ఆ పార్టీ క్యాడర్‌లో తీవ్ర అయోమయ పరిస్థితులు నెలకొన్నాయి. కాగా .. భువనగిరి నియోజకవర్గంపై కోమటిరెడ్డి బ్రదర్స్‌కు గట్టి పట్టు ఉండడంతో వారు సూచించే అభ్యర్థినే పార్టీ అభ్యర్థిగా ప్రకటించే అవకాశాలు కనిపిస్తున్నాయి .

2వ పేజీలో...

# విడుదల అయిన ఎన్నికల షెడ్యూల్

మొదటి పేజీ తరువాయి

కాగా .. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులను ఢీ కొట్టే అభ్యర్థిపై బీఆర్ఎస్ నేతలు అన్వేషణ చేస్తున్నారు. ఈ నియోజకవర్గంలో బీసీ ఓటర్లు అధికంగా ఉండడంతో ఆ సామాజిక వర్గాలకు చెందిన అభ్యర్థినే బరిలోకి దిగేందుకు బీఆర్ఎస్ నేతలు కసరత్తులు చేస్తున్నట్లు తెలుస్తుంది. భువనగిరి పార్లమెంట్ పరిధిలోని మునుగోడు, ఆలేరు, తుంగతుర్తి, నకిరేకల్, భువనగిరి, జనగామ, ఇబ్రహీంపట్నం అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. 7 నియోజకవర్గాల్లో జనగామ అసెంబ్లీ నియోజకవర్గం మినహా మిలిగిన ఆరు అసెంబ్లీ స్థానాలు హస్తం ఖాతాలో ఉండడంతో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనే సునాయస విజయం సాధిస్తుందనే ధీమాతో ఆ పార్టీ నేతలు ఉన్నారు. కాగా .. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఉన్న వాతావరణం పూర్తిగా ప్రస్తుతం మారిందని విజయం తమవైపే ఉంటుందని, అందుకు బలమైన అభ్యర్థిని బరిలోకి దించేందుకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకత్వం ముమ్మర కసరత్తులు చేస్తున్నట్లు సమాచారం. కాగా .. గత ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను క్షేత్రస్థాయిలోకి తీసుకుని వెళ్లి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి విజయం వైపు దూసుకుపోవాలని బీజేపీ రాష్ట్ర నాయకత్వం భావించింది. కాగా .. 2008వ సంవత్సరంలో మిర్యాలగూడ పార్లమెంట్ నియోజకవర్గం రద్దు అయ్యి, భువనగిరి నియోజకవర్గం కొత్తగా ఏర్పడింది. అప్పటి నుంచి భువనగిరి నియోజకవర్గం నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, బూర నర్సయ్యగౌడ్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలు గెలుపొందారు. టీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన బూర నర్సయ్యగౌడ్ ఇటీవల మారిన రాజకీయ సమీకరణలో బీజేపీలో చేరారు. గత దశాబ్దకాలంగా ఈ నియోజకవర్గంలో తనకున్న పరిచయం కలిసివస్తుందన్న ధీమాతో ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఇదిలా ఉండగా .. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న దుందుడికి వ్యవహారాలను ఎండగట్టి తమ అభ్యర్థిని గెలిపించుకునేందుకు రాష్ట్ర పార్టీ కీలక నేతలను ఎన్నికల ప్రచారంలో దించి సునాయస విజయంతో గులాబీ జెండా ఎగురవేస్తామన్న ధీమాతో ఆ పార్టీ శ్రేణులు భావిస్తున్నారు. భువనగిరి నియోజకవర్గం పరిధిలో 2141 పోలింగ్ కేంద్రాలు ఉండగా అందులో 18,00,398 మంది ఓటర్లు ఉండగా అందులో 8,94,784 మంది స్త్రీలు 9,05,501 మంది పురుషులు ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉంది. కాగా గత అసెంబ్లీ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్‌కు 8,17,279 ఓట్లు రాగా .. బీఆర్ఎస్‌కు 5,60,002 ఓట్లు, బీజేపీకు 74,506ల ఓట్లు పోలైనట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం రాజధానికి సమీపంలో ఉండడంతో మూడు పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకుని పావులు కదుపుతున్నట్లు సమాచారం.

# పెరగనున్న ఓటర్లు

మొదటి పేజీ తరువాయి

ఫిబ్రవరి 8న విడుదల చేసిన ఓటర్ల తుది జాబితా ప్రకారం కోదాడ నియోజకవర్గంలో 2,45,201 ఓటర్లు నమోదు అయారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 2,50,99 మంది ఓటర్లు, సూర్యాపేట నియోజకవర్గంలో 2,42,945 మంది ఓటర్లు, తుంగతుర్తి నియోజకవర్గంలో 2,57,999 మంది ఓటర్లు నమోదు అయ్యారు. ఆలేరు నియోజకవర్గంలో 2,33,860 మంది, భువనగిరి నియోజకవర్గంలో 2,19,957 మంది నమోదు అయ్యారు. మునుగోడు నియోజకవర్గంలో 2,56,063 మంది, నకిరేకల్ నియోజకవర్గంలో 2,33,286 మంది ఓటర్లు, నల్గొండ నియోజకవర్గంలో 2,47,722 మంది ఓటర్లు, మిర్యాలగూడ నియోజకవర్గంలో 2,35,334 మంది ఓటర్లు నాగార్జున సాగర్ నియోజకవర్గంలో 2,35,795 మంది, దేవరకొండ నియోజకవర్గంలో 2,61,858 మంది ఓటర్లు నమోదు అయ్యారు. ప్రస్తుతం ఓటర్ల జాబితా ప్రకారం ఉమ్మడి నల్గొండ జిల్లా పురుషుల కంటే మహిళలు 40,506 అధికంగా ఉన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 12 నియోజకవర్గాలకు గాను 10 నియోజకవర్గాల్లో మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు. నకిరేకల్, దేవరకొండ నియోజకవర్గాల్లో మాత్రం పురుషుల ఓటర్లు అధికంగా ఉన్నారు. ఓటర్ల నమోదుకు మరో అవకాశం ఇవ్వడంతో ఓటర్ల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. కొత్తగా ఓటు నమోదు చేసుకునేందుకు ఫారం 8 ద్వారా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో బీఎల్‌వో, నియోజకవర్గ ఎన్నికల అధికారి, సహాయ ఎన్నికల అధికారికి ధరఖాస్తు చేసుకోవచ్చు. ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకునే వారు వెబ్‌సైట్‌లో ఫారం 8ని పూరించాలి. ఈ మేరకు అధికారులు ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో మహిళా ఓటర్లే అభ్యర్థుల గెలుపు, ఓటములను నిర్ణయించనున్నారు. ఇదిలా ఉండగా ఎన్నికల కోడ్‌ను పకడ్బందీగా అమలు చేసేందుకు అధికార యంత్రాంగం తనిఖీలు ముమ్మరం చేసింది. కోడ్‌ను ఉల్లంఘిస్తే కొరడా ఝులిపిస్తున్నారు. రాజ్యాంగంలోని 324వ అధికరణ ప్రకారం ఎన్నికల షెడ్యూల్ విడుదల అయినప్పటి నుంచి ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో పనులను పర్యవేక్షించే అధికారం ఎన్నికల కమిషన్‌కు మాత్రమే ఉంటుంది. కోడ్ ఉల్లంఘనలపై ఎవరైనా సరే ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేయవచ్చు. ఫ్లయింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేశారు. చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి తనిఖీలను ముమ్మురం చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఎలాంటి ఆధారాలు లేకుండా రూ.50వేలకు మించి పైసలను తీసుకువెళ్తే పట్టుకుని సీజ్ చేస్తున్నారు. ఈ మేరకు ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం జిల్లాల్లో అధికార యంత్రాంగం, కోడ్ అమలుపై దృష్టి సారించింది. ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలకు ఫుల్‌స్టాప్ పడింది. ప్రజాప్రతినిధులు, అధికారిక కార్యక్రమాలను ఎన్నికల వ్యవహారంతో ముడి పెట్టకూడదు. నాయకులు సభలు నిర్వహిస్తే అందుకు సంబంధించి ప్రదేశాలు, సమయం వివరాలు పోలీసులకు ముందే తెలపాలి. ఏ రాజకీయ పార్టీ అభ్యర్థులు అయినా సరే రెచ్చగొట్టే ప్రసంగాలు చేయకూడదు. కులం, మతం, ప్రాతిపదికన ఓట్లు అడగకూడదు. నిరాధారమైన ఆరోపణలు చేయకూడదు. నియమావళి ఉల్లంగిస్తే ముందుగా ఎలక్షన్ కమీషన్ నోటీసులు పంపుతుంది. తీవ్రతను బట్టి కేసులను నమోదు కూడా చేస్తారు. ఈ క్రమంలో రాజకీయ పక్షాల నాయకులు ఎన్నికల కోడ్‌కు సంబంధించి ఎంతో జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంటుంది. లేనిపక్షంలో అధికార యంత్రాంగం కొరడా ఝులిపిస్తుంది. ఇదిలా ఉండగా లోక్‌సభ ఎన్నికల విడుదల కావడంతో రాజకీయ పక్షాల్లో వేడి ఊపందుకుంది. 2008కు ముందు మిర్యాలగూడ లోక్‌సభ స్థానం ఉన్నది. ఆ తరువాత జరిగిన నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా మిర్యాలగూడ స్థానం రద్దు అయ్యింది. భువనగిరి లోక్‌సభ నియోజకవర్గం కొత్తగా ఏర్పడింది. ప్రస్తుతం ఉమ్మడి నల్గొండ జిల్లాలో నల్గొండ, భువనగిరి లోక్‌సభ స్థానాల్లో అభ్యర్థులు పోటీ చేసేందుకు సమాయత్తం అవుతున్నారు. టికెట్ల కోసం వివిధ రాజకీయ పక్షాల ఆశావాహులు ఎవరి పరిధిలో వారు ప్రయత్నాలు చేసుకుంటున్నారు. నల్గొండ లోక్‌సభ పరిధిలో 7 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా భువనగిరి నియోజకవర్గాల పరిధిలో 8 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. షెడ్యూల్ విడుదలతో లోక్‌సభ పోరుకు రాజకీయ పక్షాలు సన్నద్ధం అవుతున్నాయి.

# అందని వేతనాలు

మొదటి పేజీ తరువాయి

ఇదిలా ఉండగా .. గ్రామీణ అభివృద్ధి శాఖలో 23 మంది ఏపీఎంలు, 43 మంది సీసీలు, ఐదుగురు డీపీఎంలు పనిచేస్తున్నారు. వీరికి సైతం రెండు మాసాలుగా వేతనాలు నిలిచిపోవడంతో అర్ధాకలితో అలమటిస్తున్నారు. యాదాద్రి జిల్లాలో 17 మండలాల పరిధిలో 421 గ్రామపంచాయతీల్లో 265 మంది ఫీల్డ్ అసిస్టెంట్‌లు విధులు నిర్వహిస్తూ నిలువ నీడ లేని నిరుపేదలకు ఉపాధి కల్పిస్తూ పట్టణ కేంద్రాలకు వలసలు నివారించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న చిరు ఉద్యోగులు 4 మాసాలు కావస్తున్నా వేతనాలు అందడం లేదు. జిల్లా పరిధిలో వైద్యఆరోగ్యశాఖలో ఎన్నార్‌హెచ్‌ఎం పథకం కింద విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి సైతం నాలుగు నెలలుగా వేతనాల చెల్లింపులు నిలిచిపోయాయి. ప్రభుత్వం ఒక వైపు ప్రతి నెల 1వ తేదీనే ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు చెల్లిస్తున్నామని స్పష్టమైన ప్రకటన చేసినప్పటికి క్షేత్ర స్థాయిలో మాత్రం దినం పనిచేస్తే పూట గడవని చిరు ఉద్యోగులకు మాత్రం నెలల తరబడి వేతనాల చెల్లింపు ప్రక్రియలు నిలిచిపోయినా సంబంధిత అధికారులు దాట వేసే ధోరణి అవలంభిస్తున్నారే తప్ప సమస్య పరిష్కారానికి చొరవ చూపడం లేదని సర్వత్రా విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. ఇదిలా ఉండగా వేతనాల చెల్లింపులు నిలిపివేయడంతో ఉపాధి హామీ పథకం నిర్వహణకు సంబంధించిన కార్డు జెన్స్ బిల్లుల నెలల తరబడి విడుదలకు నోచుకోకపోతుండడంతో అప్పు, సప్పు చేసి విధులు నిర్వహించాల్సి దుస్థితి ఉపాధి హామీ పథకంలో కొట్టొచినట్లు కనిపిస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వేతనాలు అందక అర్ధాకలితో అలమటిస్తున్న చిరుద్యోగులకు బకాయి వేతనాలను సకాలంలో విడుదల చేసి ఇతర ప్రభుత్వ ఉద్యోగులకు 1వ తారీఖున చెల్లిస్తున్న వేతనాల తరహాలో ఏ మేరకు ఖజానాలో వేతనాలు జమ చేస్తారో వేచి చూడాల్సిందే.

## ప్రారంభమైన 10వ తరగతి పరీక్షలు

మొదటి పేజీ తరువాయి

పరీక్ష కేంద్రాలను కలెక్టర్ ఎస్.వెంకట్రావు, జిల్లా విద్యాశాఖాధికారి అశోక్, ఫ్లాయింగ్ స్క్వాడ్స్ బృందాలు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. గంట ముందుగానే విద్యార్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించారు. కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగిన చర్యలు తీసుకున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144వ సెక్షన్ విధించడంతో పాటు జిరాక్స్ సెంటర్లను మూసివేయించారు. కేంద్రాలలో మంచి నీరు విద్యుత్, సౌకర్యాన్ని కల్పించారు. పకడ్బందీగా పరీక్షలు నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. సూర్యాపేట పట్టణంలో కాకతీయ హై స్కూల్, వాణి విద్యామందిర్ హై స్కూల్ పరీక్ష కేంద్రాలను కలెక్టర్ ఎస్.వెంకటరావు పరిశీలించారు. కేంద్రాల వద్ద పోలీసులను అప్రమత్తంగా సూచించారు. విద్యార్థులందరిని తనిఖీ చేసి పరీక్ష కేంద్రంలోకి పంపాలన్నారు. సెల్‌ఫోన్‌లను అనుమతించవద్దని అన్నారు. పరీక్షలను సజావుగా జరిగేలా చూడాలన్నారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా వాతావరణాన్ని కల్పించాలని అన్నారు. 99 శాతం విద్యార్థులు పరీక్షలకు హాజరు అయ్యినట్లు కలెక్టర్ తెలిపారు. సూర్యాపేట పట్టణంలోని కాకతీయ హైస్కూల్‌లో 140 మంది విద్యార్థులకు గాను 139 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు, ఒకరు గైర్హాజరు అయ్యారని, ఛీఫ్ సూపరింటెండెంట్ సి.హెచ్.శ్రీహరి, కలెక్టర్ తెలిపారు. వివేకవాణి విద్యామందిర్ హై స్కూల్‌లో 180 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యినట్లు ఛీఫ్ సూపరింటెండెంట్ రమణారెడ్డి కలెక్టర్‌కు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో శైలజ, అధికారులు పాల్గొన్నారు.

## ఆలేరు కురుమ సంఘం నూతన కమిటీ ఎన్నిక



**ఆలేరు ప్రభాతవార్త:** ఆలేరు మండల నూతన కురుమ సంఘం కార్యవర్గం సోమవారం స్థానిక బీరప్ప గుడి ఆవరణలో ఆలేరు పట్టణ కురుమ సంఘం అధ్యక్షులు ఎగ్గిడి శ్రీశైలం, పెరపు రాములు పర్యవేక్షణలో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఆలేరు మండల నూతన అధ్యక్షులుగా బండ పర్వతాలు, ఉపాధ్యక్షులుగా బండి నాగయ్య, నంద మల్లేష్, బండ వర మల్లేష్, జెన్నే బిక్షపతి, ప్రధాన కార్యదర్శి జుకంటి రమేష్, సహాయ కార్యదర్శి మైల శ్రీశైలం, పెరపు శ్రీశైలం, అల్లిని బిక్షపతి, కోశాధికారులు బుగ్గ మహేందర్, కుళ్ళ రాంనర్సయ్య, కరిగె మల్లేష్, మంత్రి రమేష్, కార్యవర్గ సభ్యులుగా బండి రమేష్, కడకంచి సోములు, మలుగస్వాములు, అయిల రాములు, గవ్వల పాండు, కడకంచి రాజు, బొడ్డు అయిలయ్య, మంగ సత్తయ్య, ముఖ్య సలహాదారులుగా జెల్లి నర్సింహులు, పిక్క శ్రీనివాస్, మంగ నర్సింహులు, కుళ్ళ నర్సింహులు, ఎగ్గిడి మల్లయ్య, పత్తి వెంకటేష్, పోతరాజు బాలరామ్, ఐక్కిరి సహదేవ్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ.. అన్నా ఎన్నికకు సహకరించిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, ఆలేరు మండల కురుమ సంఘం అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని, మండల కమిటీ సహకారంతో మండలంలో ఉన్న కురుమ సంఘం సమస్యలు పరిష్కారిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, ఆలేరు పెద్ద కురుమ ఎగ్గిడి శ్రీనివాస్, కుళ్ళ సిద్దులు, శ్రీనివాస్, జెట్టా బాలనర్సయ్య, వస్పరి బాలయ్య, మంత్రి మహేష్, ఎగ్గిడి విద్యాసాగర్, బందెల విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## పశు వైద్య శాఖ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



**గుండాల ప్రభాతవార్త:** పశు వైద్య శాఖ అందిస్తున్న సేవలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పరిషత్ అధికారి డాక్టర్ ప్రత్యూష అన్నారు. సోమవారం ఆమె మండలంలోని పాచిల్ల గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల శిబిరంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 180 పశువులకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో వీఏ ప్రవీణ్, గోపాలమిత్రులు గోవింద్, నరేష్, శేఖర్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల ఏకగ్రీవంగా ఎన్నిక





**నిడమనూరు, మార్చి 18, ప్రభాతవార్త :** నిడమనూరు మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శులను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ ఉపాధ్యక్షులుగా కంచి సుజాత, నిడమనూరు మండలం రాజన్నగూడెం గ్రామ పంచాయతీ సహాయ కార్యదర్శిగా కనకరాజు వెంకటేశ్వర్లును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

# పిల్లలకు రోజువారి సమతుల అహారం అందజేయాలి

**హాలియా, ప్రభాతవార్త, మార్చి 18:** పిల్లలకు రోజువారి సమతుల అహారం అందజేయడం వల్ల పోషణ స్థితి మెరుగవుతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదవి అన్నారు. సోమవారం ఐసీడీఎస్ ప్రాజెక్టు అనుముల, హాలియా సెక్టార్ పరిధిలోని పేరూరు, పంగవాని కుంట, పంగవానికుంటతండా గ్రామాల్లో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించి పోషణ స్థాయిని మెరుగుపరచడానికి తల్లులకు అవగాహన కల్పించారు. అన్ని రకాల చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, అకు కూరలు కూరగయాలు, పండ్లు, పిండి పదార్థాలు మాంసకృతులు ఎక్కువగా తీసుకోవాలని అలా తీసుకున్నప్పుడే పోషణ స్థితి మెరుగువతుందన్నారు. అంగన్ వాడీ కేంద్రంలో నిర్వహించు పూర్వ ప్రాథమిక విద్యకు 3-6 సంవత్స రాల లోపు పిల్లలని పంపించాలని, పోషకఅహారంతో పాటు అట పాటలతో విద్యను నేర్పించడం జరుగుతుందన్నారు. అనంతరం గర్భిణీ స్త్రీకి సీమంతం చేసి ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎమ్ వెంకటరెడ్డి, టీచర్స్ అలివేలు, పంచాయతీ సెక్రటరీ



సైదయ్య, అంగన్‌వాడీ టీచర్స్ వనజాకుమారి, సోనీ, సునీత, మంగమ్మ, నాగజ్యోతి, గోవిందమ్మ, అశా వెంకటమ్మ, మహిళలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పది పరీక్షలు ప్రారంభం

**సంస్థాన్‌నారాయణపురం, మార్చి 18 ప్రభాతవార్త**

సంస్థాన్‌నారాయణపురం మండలంలో సోమవారం నిర్వహించిన పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించారు. మండలంలో మొత్తం మూడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో టిఎస్ఆర్ఎస్‌బి సర్వేల్ సెంటర్‌లో 151 మంది, జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల కేంద్రంలో 129 మంది, జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలల సెంటర్‌లో 159 మందికి గాను 158 మంది హాజరు అయినట్లు తెలిపారు. మండలం మొత్తం 439 మందికి గాను 438 మంది హాజరయ్యారు.

## బిఎస్‌పికి అందోజు రాజీనామా

**సంస్థాన్‌నారాయణపురం, మార్చి 18 ప్రభాతవార్త**



మునుగోడు నియోజకవర్గ బిఎస్‌పి ఇంచార్జీ అందోజు శంకరాచారి తన పదవికి, పార్టీకి రాజీ నామా చేస్తున్నట్లు ప్రకటించారు. తాను బిఎస్‌పిలో చేసిన ఉద్యమాలకు మద్దతు పలికిన ప్రతి నాయకుడు, కార్యకర్తలు, నియోజవకర్గ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## కాలాడి శ్రీ ఆదిశంకర మఠం తెలంగాణ ట్రస్టు చైర్మన్‌గా బొబ్బిళ్ల మురళి

**చౌటుప్పల్, మార్చి 18 ప్రభాతవార్త**



కాలాడి శ్రీ ఆదిశంకర మఠం తెలంగాణ ట్రస్టు చైర్మన్‌గా చౌటుప్పల్‌కు చెందిన బొబ్బిళ్ల మురళి నియమితులయ్యారు. ప్రపంచంలోని అనిన ప్రాంతాల్లో పీఠాలు ఏర్పరిచి ఆధ్యాత్మిక చింతనను, సామాజిక సేవా కార్యక్రమాలను, ధార్మికను ప్రజలందరికీ అందించే ఉద్దేశంతో ఇప్పటి వరకు 33 పీఠాలను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా 34వ పీఠం బ్రాంచ్‌ను తెలంగాణలో ఏర్పాటు చేస్తూ ఈ నెల 17వ తేదీన హైదరాబాద్‌లోని సికింద్రాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మొదటి ట్రస్టు చైర్మన్‌గా మురళిని నియమించారు. ట్రస్టు వైస్ చైర్మన్‌గా టి.శ్రీనివాస్‌రెడ్డి, పిఎం సంజీవకుమార్, జనరల్ సెక్రటరీగా ఉన్ని కృష్ణన్ నంబూద్రి, జాయింట్ సెక్రటరీగా ఎన్ఎం.సంజీవ్‌కుమార్, కోశాధికారిగా ఉమాకాంత్, మేనేజింగ్ ట్రస్టీలుగా ఎన్.ఉదయ్‌కుమార్, టి.కృష్ణన్, శివ శంకర్ నాయక్, కెకె.అనిల్‌కుమార్‌లు ఎన్నికయ్యారు.

## ప్రశాంతంగా పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం

**చౌటుప్పల్, మార్చి 18 ప్రభాతవార్త**



చౌటుప్పల్ మండలంలో సోమవారం నిర్వహించిన పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండలంలో మొత్తం ఏడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. జెడ్పీ ఉన్నత పాఠశాల చౌటుప్పల్‌లో 200 మందికి గాను 199 మంది హాజరయ్యారు. మల్లికార్జున పాఠశాలలో ఏరా ్పటు చేసిన పరీక్షా కేంద్రంలో 169 మందికి గాను 169 మంది, తంగడపల్లి ఉన్నత పాఠశాల సెంటర్‌లో 150 మందికి గాను 149 మంది, అన్నా మెమోరియల్ స్కూల్ సెంటర్‌లో 171 మందికి గాను 171 మంది, సాన్‌జాన్ ఉన్నత పాఠశాలలో 180 మందికి గాను 180 మంది, క్రిష్ణవేణి పాఠశాల సెంటర్‌లో 190 మందికి గాను 190 మంది హాజరు కాగా టిఎస్ఎంఎస్ మోడల్ స్కూల్‌లో 200 మందికి గాను 198 మంది హాజరు కాగా మొత్తం 1260 మందికి గాను 1256 మంది హాజరు కాగా నలుగురు గైర్హాజర్ అయినట్లు ఇంచార్జీ ఎంఇఓ నాగవర్ధన్‌రెడ్డి తెలిపారు.



## ప్రశాంతంగా పదవ తరగతి వార్షిక పరీక్షలు

**బీబీనగర్, మార్చి 18 ప్రభాతవార్త**

బీబీనగర్ మండలంలో సోమవారం నిర్వహించిన ఎస్సెస్సీ వార్షిక పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించారు. మండలంలోని మొత్తం 764 మందికి గాను నాలుగు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొదటి రోజు పరీక్షలకు 763 మంది హాజరు కాగా ఒక్కరు గైరా ్హజర్ అయ్యారని ఎంఇఓ నాగవర్ధన్‌రెడ్డి తెలిపారు. పరీక్షా కేందరాలను డిఇఓ కె.నారాయణరెడ్డి సందర్శించి పరిశీలించారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో హోమం వేడుకలు

**చౌటుప్పల్, మార్చి 18 ప్రభాతవార్త**



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని వలిగొండ రోడ్డులో గల శ్రీశ్రీశ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం ఆలయ కమిటీ చైర్మన్ సుర్కంటి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయంలో గణపతి పూజ, శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి వారికి విశేష పంచామృత అభిషేక, సహస్రనామ పుష్పార్చన, ధ్వజారో హణము, హోమం, తీర్థ ప్రసాద వితరణ తదితర ధార్మిక కార్యక్రమాలను నిర్వహించారు. వేడుకల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, ఆలయ ప్రధాన కార్యదర్శి పాశం సంజయ్‌బాబు, నాగిళ్ల రామచంద్రం, సుర్కంటి కనకారెడ్డి, ఆకుల శ్రీకాంత్, చెవ ్వగోని వెంకటేశం, ఉప్పాగుల రమేష్, కొరగోని లింగస్వామి, తోర్పునూరి శ్రీనివాస్, బడుగు మాణిక్యం, ముత్యాల మోహన్‌రెడ్డి, కానుగు శేఖర్, ఆలయ అర్చకులు సంతోష్‌కుమార్ శాస్త్రి తదితరులున్నారు.

## ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు

**నాగార్జునసాగర్, మార్చి 18, ప్రభాతవార్త:**



నాగార్జునసాగర్‌లో పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. హిల్‌కాలనీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 139 మంది విద్యార్థులకు గాను 139 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. సెయింట్ జోసెఫ్ హైస్కూల్‌లో నిర్వహించిన పరీక్షా కేంద్రంలో 170 మంది విద్యార్థులకు గాను 170 మంది విద్యార్థులు హాజరైనారని పరీక్షల ఛీఫ్ సూపరింటెండెంట్ కుర్మారెడ్డి, శ్రీనివాస్ తెలిపారు.

## అంగన్‌వాడి టీచర్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు

**సంస్థాన్‌నారాయణపురం, మార్చి 18 ప్రభాతవార్త**

సంస్థాన్‌నారాయణపురం మండలం కోతులాపురం గ్రామంలోని అంగన్‌వాడి టీచర్ వీరమల్ల విజయ అలియాస్ బొంగు అనురాధ గత 12 రోజులుగా ఎలాంటి సమాచారం లేకుండా ఉన్నతాధికారులకు కనీస సమాచారం లేకుండా విధులకు హాజరు కాకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ గ్రామస్తులు జిల్లా కలెక్టర్, సిడిపిఒలకు వేర్వురుగా విన్నవించారు. వినతిపత్రం అందజేసిన వారిలో పుష్పలత, రమ్య, అనిత, హేమలత, స్వాతి, సహదేవ్, యాదగిరి, ప్రభు తదితరులున్నారు.

## జైలు శిక్ష

**గుర్రంపోడ్, మార్చి 18, ప్రభాతవార్త:**



గుర్రంపోడ్ గ్రామానికి చెందిన మర్రి సరిత, వాళ్ళ నాన్న జల శ్రీనులను అదే గ్రామానికి చెందిన వ్యక్తి జాల కామయ్య కర్రతో దాడి చేసి కొట్టి గాయపర్చిన విషయమై గుర్రంపోడ్ ఎస్ఐ శివ ప్రసాద్ సిఆర్ నెం. 109/2023 యుఎస్ 326, 324, 504 ఐపిసి క్రింద కేస్ రిజిష్టర్ చేసి అభియోగ పత్రం కోర్టు యందు దాఖలు చేయగా ఏపిపి వాదనలు వినిపించారు. శ్రీ దేవరకొండ మెజిస్ట్రేట్ నేరం నిరూపణ అయినందున అట్టి వ్యక్తిపై 9నెలల జైల్ శిక్ష మరియు రూ. 5వేలు జరిమానా విధించడం జరిగింది. ఇట్టి విషయంపై హెడ్ కానిస్టేబుల్ శ్రవణ్‌కుమార్‌ను ఎస్ఐ శివప్రసాద్‌ను ఉన్నతాధికారులు ప్రశంశించారు.

## కేతేపల్లిలో ప్రారంభమైన ఎస్ఎస్‌సి పరీక్షలు

**కేతేపల్లి, మార్చి 18, ప్రభాతవార్త:**

కేతేపల్లి మండలంలోని రెండు సెంటర్‌లో 10వ తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభం అయ్యాయని యంఈఓ నాగయ్య తెలిపారు. మండలంలోని కేతేపల్లి జెడ్పిహెచ్ఎస్‌లో 243 మంది, చెర్కుపల్లి జెడ్పిహెచ్ఎస్‌లో 146 మంది మొత్తం 389 మంది విద్యార్థినీ, విద్యార్థులు గైర్హాజరు లేకుండా అందరూ హాజరైనారని ఆయన తెలిపారు. ఇవనదరు చీఫ్ సూపరింటెండెంట్లు, ఇద్దరు డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు, పరీక్షలు పర్యవేక్షించారని, 21 మంది ఇన్విజిలేటర్లు, ఉపాధ్యాయులు పరీక్షలు నిర్వహించారని ఆయన తెలిపారు. రెండు సెంటర్‌లో కేతేపల్లి ఎస్ఐ శివతేజ తన సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

## పదవ తరగతి విద్యార్థులకు కూల్‌వాటర్ పంపిణీ

**హాలియా, ప్రభాతవార్త, మార్చి 18:** పదవ తరగతి వార్షిక పరీక్షలు రాసే విద్యార్థులకు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం హాలియా అధ్వర్యంలో ప్రతి రోజు 20కూల్‌వాటర్ క్యాన్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా హాలియాలోని 4 సెంటర్లలో పరీక్షలు రాసే విద్యార్థులకు వేసవిలో దాహం తీర్చడానికి సరఫరా చేస్తున్నట్లు సంఘం అధ్యక్షులు పాంపాటి పాండరయ్య తెలిపారు. అయన వెంట వాసుదేవుల పుల్లారెడ్డి, కార్యదర్శి తుమురుగోటి రామ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



కోదాడ



వార్త

# మండలంలో ప్రారంభమైన వరికోతలు

*నడిగూడెం,మార్చి18, ప్రభాతవార్త :*

మండలంలో యాసంగి వరికోతలు ప్రారంభం అయ్యాయి. అదునులో సాగు చేసిన వరి చేతికి అందడంతో వరికోతలు ప్రారంభించారు. ముఖ్యంగా వ్యవసాయ బావులు, బోర్లు, చెరువుల కింద సాగు చేసిన వరికోతలు ఊపందుకుంటున్నాయి. ఈ ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితులతో వరిపైర్లు ఎండిపోయాయి. సాగర్ ఎడమ కాలువ కింద సాగు చేసిన వరిపైర్లు ఎండిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. బోర్లు, బావుల కింద వరి సాగు చేసిన రైతులు కొంత మేరకు ఉపశమనం పొందారు. ఒకవైపు తీవ్ర వర్షాభావ పరిస్థితులు, మరోవైపు వాతావరణంలో మార్పుతో వరిపైర్లకు తెగుళ్ళు సోకి పంట దిగుబడి తగ్గింది. పెట్టుబడి పెరిగినప్పటికి దిగుబడి తగ్గడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎకరానికి 25బస్తాలకు మించి దిగుబడి రాలేదని, ఆవేదన చెందుతున్నారు. పెట్టిన పెట్టుబడి కూడా ఉండే పరిస్థితి లేకుండా పోయింది. కూలీల కొరత కారణంగా యంత్రాలను ఉపయోగించి వరికోతలు కొనసాగిస్తున్నారు. ఎంత తీవ్రత పెరగడంతో కూలీలు వరికోతలకు ముందుకు రావడం లేదు. దీంతో యంత్రాలను



వినియోగించి తొందరగా వరికోతలు పూర్తిగావించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. మరో వారం, 10 రోజులలో వరి కోతలు ముమ్మరం కానున్నాయి. ఏది ఏమైనప్పటికి యాసంగి సీజన్‌లో వరి సాగు చేసిన రైతులకు పరిస్థితులు అనుకూలించకపోవడంతో తీవ్రంగా నష్టపోయారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలని అంటున్నారు.

# కాంగ్రెస్ పార్టీపై అసత్య ప్రచారాలు మానుకో

-మీ ఇంటికి కాంగ్రెస్ పార్టీకి ఏం సంబంధం

-కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నాలు మానుకో

-కృష్ణారెడ్డి అసత్య ప్రచారాన్ని ఖండిస్తున్నాం

-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి

**అనంతగిరి ప్రభాతవార్త:** శాంతినగర్ గ్రామ మాజీ సర్పంచ్ బద్దం కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీపై కావాలని అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆయన ఇంటిని(ఆర్ఓడబ్ల్యూ) నిబంధనల ప్రకారం కూల్చుతుంటే.. కావాలని కాంగ్రెస్ పార్టీ చేయిస్తుందని ఆరోపణలు చేయడం సరికాదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి, కోదాడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గునుకుల గోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. 365 ఏ ఖమ్మం జాతీయ రహదారి విస్తరణలో భాగంగా గ్రామంలో సుమారు 75 మంది ఇండ్లు కూల్చివేసారని, దానికి సంబంధించి నష్టపరిహారం కింద అప్పటి ప్రభుత్వం సంవత్సరం క్రితమే డబ్బులు కూడా చెల్లించిందన్నారు. కృష్ణారెడ్డి ఇల్లును ఆర్ఓడబ్ల్యు అధికారులు మార్కింగ్ పెట్టి సంవత్సరం గడిచిన కూల్చకుండా ఆపుకుంటూ వచ్చింది నీవు కాదా అన్నారు. మీ కుటుంబ సభ్యుల అనారోగ్యాన్ని అడ్డు చూపి వాయిదా వేసుకుంటూ వచ్చావని, మానవతా దృక్పథంతో అధికారులు సైతం నీకు



చాలా గడువు ఇచ్చారన్నారు. అయినప్పటికీ సరైన సమయంలో ఇల్లు కూల్చకుండా నీవు సమయం వృధా చేసి, అధికారులు వారి గైడ్లెన్స్ ప్రకారం కూల్చడానికి ప్రయత్నిస్తే అది కాంగ్రెస్ పార్టీ నాయకులే కావాలని చేయిస్తున్నారని, ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. గతంలో కూడా అనేక మార్లు మా పార్టీపై మళ్ళీ మళ్ళీ బురదజల్లే ప్రయత్నం చేస్తున్నవని ఇది సరైన పద్ధతి కాదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్‌లు గుర్రం వెంకటరెడ్డి బాబు నాయక్, మండల నాయకులు డేగ కొండయ్య, శాంతినగర్ గ్రామస్తులు రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సాగుతున్న ప్రతిష్ట మహోత్సవాలు

*కోదాడ రూరల్,ప్రభాతవార్త:*



పట్టణంలో పునర్నిర్మించిన శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో ప్రతిష్ట మహోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. మూడవరోజు సోమవారం యాగశాల వద్ద ఏర్పాటు చేసిన 18 హోమగుండాల వద్ద దంపతులు యోగ కార్యక్రమాలను నిర్వహించారు. వేద పండితులు తెల్లవారు జాము నుండే విశేష పూజలు, హోమాలు నిర్వహించారు. రుద్రాభిషేకం, రుద్రహోమం, విశ్వక్సేన పూజ, సుప్రభాతం, ప్రభంతా పారాయణం, వేద పారాయణం, క్షీరాధివాసం వంటి విశేష పూజలు ఘనంగా జరిపారు. దంపతులు పూజలో పాల్గొని అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు శ్రీరామచంద్రమూర్తి స్వామివారు జగన్మోహిని అవతారంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మోహిని ఉత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. అనంతరం విమాన శిఖరాలకు జలాభిషేకం చేశారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, ప్రతిష్టా నిర్వహన కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## పాడి పశువులకు గాలి కుంటు నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలి

*కోదాడ రూరల్,ప్రభాతవార్త:*

మండలం పరిధిలోని పంతులు నాయక్ తండా, గుడిబండ, కాపుగల్లు, ఏర్రారం, గణపవరం గ్రామంలో సోమవారం పాడి పశువులకు ఉచిత గాలికుంటు టీకాలు వేయడం జరిగిందని పశువైద్యాధికారి డాక్టర్ నాగేంద్రబాబు తెలిపారు. ఈ వ్యాధి సోకితే పాడి పశువులు అధిక జ్వరంతో బాధపడుతుపాల ఉత్పత్తి తగ్గిపోయి, చూడి పశువులు ఈసుకుపోవడం వంటి లక్షణాలు చూపిస్తాయని తెలిపారు. కాబట్టి పాడి పశువులకు తప్పని సరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 238 పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు. టీకాలు వేసిన తరువాత భారత్ పశుధన్ పోర్టల్‌లో రోజువారి టీకాల వివరాలు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. పాడి రైతులు, పశ పోషకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేంద్ర, పశు వైద్య సిబ్బంది అరుణ, ఖాన్, సాయికృష్ణ, శ్రీను, శరత్, రవి, రైతులు బూర సైదులు, వీరబాబు, లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా 10వ తరగతి పరీక్షలు

*నడిగూడెం,మార్చి18, ప్రభాతవార్త :*



10వ తరగతి వార్షిక పరీక్షలు మండల కేంద్రమైన నడిగూడెంలో సోమవారం రెండు కేంద్రాలలో ప్రశాంతంగా జరిగాయి. తెలుగు పరీక్షను పకడ్బందీగా నిర్వహించారు. స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 141 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యినట్లు ఛీఫ్ సూపరింటెండెంట్ సీ.హెచ్.ధనవిజయలక్ష్మి తెలిపారు. బాలుర ఉన్నత పాఠశాలలో 157 మంది విద్యార్థులు హాజరైనట్లు ఛీఫ్ సూపరింటెండెంట్ శోభన్‌బాబు తెలిపారు. పరీక్ష కేంద్రాలను స్పెషల్ ఆఫీసర్ సతీష్‌కుమార్, తహసిల్దార్ హేమమాలిని, ఎంపీడీవో సయ్యద్‌ఇమామ్ తనిఖీ చేశారు. పరీక్షలను సజావుగా జరిగేలా చూడాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144వ సెక్షన్ విధించారు. గంట ముందుగానే విద్యార్థులను పరీక్ష కేంద్రాలలోకి అనుమతించారు. ఈ కార్యక్రమంలో డిపార్టుమెంటల్ ఆఫీసర్ నాగరాజు, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## పనుల్లో నాణ్యత ఉండాలి

*నడిగూడెం,మార్చి18, ప్రభాతవార్త :*



సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని నాయకులు బెల్లంకొండ నవీన్‌కోరారు. మండలంలోని బృందావనపురం గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. లేనిపక్షంలో సాధ్యమైనంత తొందరలో రోడ్డు దెబ్బతింటుందని పేర్కొన్నారు. కాంట్రాక్టర్‌లు, రోడ్ల నిర్మాణంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మిస్తుండడంతో ప్రజల ఇబ్బందులు తొలుగుతున్నప్పటికి నాణ్యత ప్రమాణాలు పాటించాల్సిన అవసరం ఉందన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన 10 పరీక్షలు

**అనంతగిరి ప్రభాతవార్త:** మండల పరిధిలోని త్రిపురవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పరీక్షా కేంద్రంలో పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. సోమవారం మొదటి పరీక్ష కావడంతో ఉదయం 8 గంటలకే పరీక్ష కేంద్రాల వద్దకు విద్యార్థులు చేరుకున్నారు. పదో తరగతి పరీక్షలకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని మండల విద్యాశాఖఅధికారి సలీం షరీఫ్ మీడియాకు తెలిపారు. విద్యార్థులకు అవసరమైన మంచినీళ్లు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచామన్నారు. మొదట రోజు 89 విద్యార్థులకు గాను అందరూ పరీక్షకు హాజరు కావడం విశేషం.



# చిరుధాన్యాలతో ఆరోగ్యానికి మేలు





**చిట్యాల రూరల్, మార్చి 18, ప్రభాతవార్త:**

నిత్యం మనం తీసుకునే ఆహారంలో చిరుధాన్యాలను చేర్చుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని ఐసిడిఎస్ సూపర్వైజర్ రోజా, ఎంఎల్హెచ్పి సుజిత పేర్కొన్నారు. చిట్యాల మండలంలోని తాళ్ళవెల్లంల, సుంకెనపల్లి గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పఖ్వాడ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్లీ చైల్డ్ కేర్ అండ్ ఎడ్యుకేషనల్ (ఈసిసిఈ) ప్రాముఖ్యత, చిరుధాన్యాల వినియోగం, పోషకాహారం, యాంటి నాటల్ చెకప్స్, టిఎల్ఎంలపై అవగాహన కల్పించేందుకు అంగన్వాడీ టీచర్లు కూరగాయలు, ఆకు కూరలు, గుడ్లు, రాగిజావ, కొర్రలు, జొన్నలు తదితర చిరుధాన్యాలను ప్రదర్శించారు. దీంతో పాటు ఐసిడిఎస్ ముగ్గును ఏర్పాటుచేశారు. తాళ్ళవెల్లంలలో జరిగిన కార్యక్రమంలో వారు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ చిరుధాన్యాలతో తయారు చేసిన ఆహారం తీసుకోవడంతో పోషకాలు ఎక్కువ అందుతాయని దీంతో ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్న పౌష్టికాహారం గర్భిణులు తీసుకోవడంతో పుట్టబోయే బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. చిన్నారులు, కిశోర బాలికలు, బాలింతలు పోషకాహారలోపం నుంచి విముక్తులను చేయడం, ఆరోగ్యవంతులను చేయడానికి పోషన్ పక్వాడా దోహదపడుతుందన్నారు. 3 నుండి ఐదేళ్ళ వయస్సు చిన్నారులను అంగన్వాడీకి పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, రజిత, భాగ్యమ్మ, ధనలక్ష్మి, నాగమణి, ఆయాలు కళమ్మ, సరిత తదితరులు పాల్గొన్నారు.

## పంటలు ఎండిపోయిన రైతులను ఆదుకోవాలి

**చిట్యాల రూరల్, మార్చి 18, ప్రభాతవార్త:**

వర్షాభావ పరిస్థితులతో భూగర్భ జలాలు అడుగంటి పంటలు ఎండిపోయిన రైతులను ప్రభుత్వం తగిన నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలని రైతు సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు బొంతల చంద్రారెడ్డి, బండ శ్రీశైలం, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో ఎండిన వరిపంటలను రైతు సంఘం, సిపిఎం నాయకులతో కలిసి సోమవారం పరిశీలించి, రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరువు ఏర్పడటంతో భూగర్భజలాల్లో నీరు లేక బోర్లు, బావుల్లో నీరు అడుగంటి పోయిందన్నారు. దీంతో వరి పంట పొలాలు ఎండిపోయి రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. వరి పంటకు ఎకరాకు రూ. 25వేలు పంట నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. పెట్టిన పంట పెట్టుబడి రాక రైతులు అప్పుల బాధ భరించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ, రైతు సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు ఐతరాజు నర్సింహ్మా, సిపిఎం రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను, మండల నాయకులు శీలా రాజయ్య, రైతు సంఘం నాయకులు లడే రాములు, దేశబోయిన స్వరూప నర్సింహ, అరూరి శంభయ్య, మామిడి రాములు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



## వట్టివేళ్ల నీటినఅందించే చలివేంద్రం ఏర్పాటు

**కోదాడ రూరల్,ప్రభాతవార్త:**



ఆరోగ్యకరమైన ఆయుర్వేద మూలిక వట్టివేళ్లతో మంచినీటిని అంద జేయడం అభినందనీయమని పట్టణ సీఐ రాము పేర్కొన్నారు. సోమవారం పట్టణంలో పోలీస్ స్టేషన్ పక్కన వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. వేసవికాలంలో దాహార్తులకు నీరు అందించడమే కాక వట్టివేళ్లతో కలిపిన నీటిని అందించడం అభినందనీయమన్నారు. యువత సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలన్నారు. చలివేంద్రం ఏర్పాటు చేసిన వాసవి యూత్ క్లబ్ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కార్ంగుల అంజన్న గౌడ్, వాసవి యూత్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఇమ్మడి అనంత చక్రవర్తి, డాక్టర్ వంగవీటి భరత్ చంద్ర, కోశాధికారి గుడిగుంట్ల అఖిల్, వోరుగంటి నిఖిల్, సుజిత్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలను పరిరక్షించాలి: శిరీష

**మునగాల ప్రభాతవార్త:**

హరితహారం మొక్కలను పరిరక్షించాలని డిప్యూటీ సీఈఓ శిరీష అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని నర్సరీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మట్లాడుతూ.. వేసవికాలంలో మొక్కలకు నీడ ఏర్పాటు చేయడంతో పాటు నీటి అందించడంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు. నర్సరీలోని మొక్కలను ఏపుగా పెంచాలన్నారు. హరితహారానికి అందించేందుకు సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంఓల ఎండిఓ రమేష్ దీన్ దయాల్, ఎంపీఓ భూపాల్ రెడ్డి, ఏపీవో శైలజ, టీఏ శేఖర్, ఎఫ్ఏ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి పరీక్షలు ప్రశాంతం

**కోదాడ రూరల్,ప్రభాతవార్త:**



సోమవారం ప్రారంభమైన పదవ తరగతి పరీక్ష మొదటి రోజు ప్రశాంతంగా ముగిసింది. పట్టణంలో ఏడు పరీక్ష కేంద్రాలలో పరీక్షలు నిర్వహించబడ్డాయి. 9 గంటలకు పరీక్ష ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి 8:30కే పరీక్ష కేంద్రాల వద్ద హాజరయ్యారు. మొత్తం పరీక్షకు 2261 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 2255 మంది విద్యార్థులు హాజరైనట్లు మండల విద్యాధికారి సలీం షరీఫ్ తెలిపారు.

## ప్రశాంతంగా పది పరీక్షలు

**రామన్నపేట, మార్చి18 ప్రభాతవార్త**



పదవతరగతి పరీక్షలు సోమవారం నుండి ప్రారంభం కాగా మొదటిరోజు ఈ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. మండల కేంద్రంలో మూడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 140మంది విద్యార్థులకు గాను 140 మంది హజరుకాగా, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 116మందికి 115మంది, మదర్థెరిస్సా ఉన్నత పాఠశాలలో 160మంది విద్యార్థులకు 160మంది హాజరయ్యారు.

## ఎంపిపిపై అవిశ్వాస తీర్మానం

**చండూరు,18మార్చి,ప్రభాతవార్త:**

చండూరు ఎంపిపి పల్లె కళ్యానిపై ఎప్రిల్ 1వ తేదీన అవిశ్వాస తీర్మానం పెట్టనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి అనురాధ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.దీనికి సంబందించిన నోటీసులను మండల ఎంపిటిసి సభ్యులకు అందజేసినట్లు తెలిపారు. కాగా గతంలో ఎంపిటిసి సభ్యులు ఎంపిపిపై అవిశ్వాస తీర్మానం కోరుతూ ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు.దానికి అనుగుణంగా ఆర్డీవో ఇచ్చిన ఆదేశాల ప్రకారం అవిశ్వాస తీర్మానం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

## పరీక్షా సెంటర్‌లను పరిశీలన, డీప్యూటీ సీఈఓ

**మునగాల ప్రభాతవార్త:**



ఎస్ఎస్సీ పరీక్ష కేంద్రాలను డిప్యూటీ సీఈవో శిరీష సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండల కేంద్రంలో నిర్వహిస్తున్న రెండు పరీక్షా కేంద్రాలలో 267 విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు చెప్పారు. తహసిల్దార్ ఆంజనేయులు, ఎండిఓ రమేష్ దీన్ దయాల్, ఎస్ఐ అంజిరెడ్డి, ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు విద్యార్థులు గైర్హాజర్

**మునగాల ప్రభాతవార్త:**

ఎస్ఎస్సీ పరీక్షలకు ముగ్గురు విద్యార్థులు గైర్హాజరు లైనట్లు ఎంఈఓ సలీం షరీఫ్ అన్నారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ.. రెండు సెంటర్లలో 267 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా ముగ్గురు విద్యార్థులు హాజరు కాలేదు అని, 264 మంది విద్యార్థులు హాజరయ్యారని అన్నారు.

## మండల పరిషత్ సర్వసభ్యసమావేశం

**నడిగూడెం,మార్చి18, ప్రభాతవార్త :**

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 23న స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సయ్యద్ఇమామ్ తెలిపారు. ఎంపీపీ యాపాకుల జ్యోతిమధుబాబు అధ్యక్షతన సమావేశం జరుగు తుందన్నారు. ఎంపీటీసీలు, వివిధ హోదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు తప్పనిసరిగా సమావేశానికి హాజరు కావాలని కోరారు. గత సమావేశంలో చర్చించిన సమస్యలను సమీక్షించుకుని తిరిగి కొత్త సమస్యలను పరిష్కారం దిశగా చర్చించనున్నందున సభ్యులంతా హాజరు కావాలని కోరారు.

## ప్రారంభమైన పది పరీక్షలు

**కట్టంగూర్,మార్చి 18,ప్రభాతవార్త**

మండలకేంద్రంలోని మూడు పరీక్షా కేంద్రాలలో సోమవారం పదవ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. మండల వ్యాప్తంగా మూడు పరీక్షాల కేంద్రాలను ఏర్పాటుచేయగా జడ్పీ హైస్కూల్, సాందీపని, గీతాంజలి ఇంగ్లీష్మీడియం నందు సెంటర్లు ఉన్నారు. మొత్తం 425మంది విద్యార్థులు హాజరుకావాల్సి వుండగా ఒక్క విద్యార్థి గైర్హాజర్ కావడంతో 424మంది హాజరయ్యారని మండల విద్యాధికారి ఎం.నాగయ్య వెల్లడించారు.

# కవిత అరెస్టుపై కనిపించని ఆగ్రహ జ్వాలలు

..స్పందించని నియోజకవర్గ నేతలు

...ఆమడ దూరంలోనే కనుమరుగవుతున్న బిఆర్ఎస్ నేతలు

.....ఆత్మగౌరవానికి కరువైన సానుభూతి

<u>*మర్రిగూడ,18మార్చి,ప్రభాతవార్త:*</u>

టిఆర్ఎస్ రాష్ట్ర నేత,మాజి సిఎం కెసిఆర్ కుమార్తె ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు స్థానిక బిఆర్ఎస్ నాయకులు నిరసనలు తెలుపకపోగా ఆగ్రహ జ్వాలలు ఆమడ దూరంలో కనుమరుగయ్యాయి. మునుగోడు నియోజకవర్గం స్థాయిలో కనీసం గత రెండు మూడు రోజులుగా నిరసనలుగాని, ధర్నాలు, రాస్తారోకోల జాడ కనిపించకపోవడం టిఆర్ఎస్ పార్టీ మరింత షాక్‌కు గురైనట్లు పలువురు చర్చించుకుంటున్నారు.లిక్కర్ స్కాం కేసులో కవిత ఆత్మగౌరవంపై సానుభూతి తెలిపిన నాయకుల జాడే కరువైంది. మర్రిగూడ, నాంపల్లి, చండూరు, గట్టుప్పల్, మునుగోడు మొక్కుబడిగా ఒక్కరోజు మాత్రమే అక్కడక్కడా ఒకరిద్దరు మాత్రమే పేపర్ ద్వారా స్టేట్‌మెంట్ ఇచ్చారు. బహిరంగా జనంలో సానుభూతి మాత్రం కనిపించడంలేదు. మునుగోడు నియోజకవర్గం టిఆర్ఎస్ ఇన్చార్జ్ ఉన్నారా..లేరా..అనే సంశయంపై ఆయా మండలాల నాయకులు ,కార్యకర్తలు బిక్కు బిక్కుమంటున్నారు. టిఆర్ఎస్ పార్టీ అధినేతను అడ్డుపెట్టుకుని పెద్ద పెద్ద పదవులు పొందిన నాయకులు సైతం కవిత అరెస్టుకు నిరసనలు



తెలపకపోవడం పట్ల కార్యకర్తలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.కాగా గత పది సంవత్సరాలుగా ఉన్న తెలంగాణ రాష్ట్ర సిఎం కెసిఆర్ కూతురు కవిత అరెస్టుపై సానుభూతి ప్రకటించకపోవడంపై నాయకులు, ప్రజా ప్రతినిధులపై కార్యకర్తల్లో పలు అనుమానాలకు దారి తీస్తున్నాయి.ఏది ఏమైనా బిఆర్ఎస్ పార్టీ నాయకుల మనోగతం,వ్యవహారం చూస్తే ఈ గట్టునుంటే ఓడ మల్లయ్య, గట్టుదాటితే బోడమల్లయ్య అనే చందంగా టిఆర్ఎస్ పార్టీ నాయకులను,కార్యకర్తలను రోజురోజుకూ కలవరపెడుతూ కనుమరుగవుతున్నారనే ప్రచారం సాగుతోంది.ఎమ్మెల్సీ కవిత కటకటకాల్లో ఉంటే టిఆర్ఎస్ క్యాడర్ మాత్రం అధికార పార్టీలో చేరేందుకు అంతర్గతంగా కసరత్తులు, ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది.జిల్లా, మండల స్థాయి నాయకులు,ప్రజా ప్రతినిధులు పార్లమెంటు ఎన్నికలలోపు జంపయ్యేందుకు రంగం సిద్ధం అవుతున్నట్లు చెవులు కొరక్కుంటున్నారు.




## ప్రశాంతంగా పది వార్షిక పరీక్ష

...ప్రథమ పరీక్షకు **721** మంది విద్యార్థులు హాజరు

...నలుగురు గైర్హాజరు

**చండూరురూరల్,18మార్చి,ప్రభాతవార్త:** ఈ నెల 18 నుండి ఎప్రిల్ 2 వరకు పదవ తరగతి వార్షిక పరీక్షలు జరుగనుండగా,చండూరు మండలంలో సోమవారం ప్రథమ పరీక్ష తెలుగు ప్రశాంతంగా జరిగింది.చండూరు మండలం లో 3, గట్టుప్పల్ మండలంలో 1 పరీక్షా కేంద్రాలు ఉన్నాయి. చండూరులో గాంధీజి, గట్టుప్పల మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్షా కేంద్రాలు ఉన్నాయి. సోమవారం ప్రైవేటు ,ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు తెలుగు పరీక్షకు 721మంది హాజరుకాగా,నలుగురు విద్యార్థులు గైఆర్హజరు అయ్యారు.ఆయా పరీక్షా కేంద్రాలలో 36మంది విధులు నిర్వహించారు.ఫ్లయింగ్స్ కార్డ్, ఎంఈవో గరువారావు ప్రతి ఒక్క పరీక్షా కేంద్రాన్ని తనిఖి చేశారు.

# పోషక విలువలు గల ఆహారం తీసుకోవాలి

...సిడిపివో లావణ్యకుమారి

<u>*చింతపల్లి,18మార్చి,ప్రభాతవార్త:*</u>

గర్భిణీలు, బాలింతలు పోషక విలువులు ఉండే ఆహారాన్ని తీసుకోవాలని సిడిపివో లావణ్యకుమారి అన్నారు.చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్వాడీ సెంటర్‌లో సూపర్వైజర్ జ్ఞానేశ్వరి ఆధ్వర్యంలో అదేవిదంగా గడియగౌరారం గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్వాడి సెంటర్‌లో సూపర్వైజర్ అంజమ్మ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా సిడిపివో హాజరై మాట్లాడుతూ పిల్లల ఎదుగుదల లోపం,బరువు తక్కువగా ఉన్న చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధవహించాలన్నారు.గర్భిణీ స్త్రీలు,బాలింతలకు ఎలాంటి రక్త హీనతలేకుండా ఐరన్ సప్లిమెంట్స్ ఐరన్ సుక్రో అందజేస్తున్నామని, వైద్యాధికారులందించే వైద్య,ఆరోగ్య సలహాలు పాటించాలన్నారు.రక్త హీనతవల్ల మాతృమరనాలు,శిశు మరణాలు సంభవిస్తాయని, రక్తహీనతను అధిగమించేందుకు పౌష్టికాహారంతోపాటు పలు సూచనలు, సలహాలు పొందాలన్నారు.గర్భిణీలకు,తల్లులకు పూర్వ ప్రాధాన్యత విద్య గురించి ,సిరి ధాన్యాల ప్రాధాన్యత గురించి వివరించినట్లు



తెలిపారు. ప్రాంతీయ వంటల ప్రదర్శన నిర్వహించారు.అంతేకాకుండా చిరు ధాన్యాలు,ఆకుకూరలు,పండ్లు,కూరగాయలు,తృణధాన్యాలు ఆహారంలో భాగంగా తీసుకోవాలని పోషకాహార ప్రదర్శన పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించామన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు బాలు యాదవ్, సురేష్, అంగన్వాడీ టీచర్లు వినోద,రజిత,నీలావతి, లక్ష్మమ్మ, వెంకటమ్మ, వీణ, పద్మ, ప్రేమలత, ప్రసన్న, పద్మమ్మ, రాణి, ఎఎన్ఎం భాగ్యలక్ష్మి, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

## నూతన పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డిఓ

<u>*మునుగోడు, మార్చి 18, ప్రభాతవార్త:-*</u>




మండల పరిధిలోని పులిపులుపుల గ్రామ అవాసంలోని బిరెల్లి గూడెం 130/ఎ, కల్వలపల్లి గ్రామ అవాసంలోని కాశవారిగూడెం 128/ఎ, మునుగోడు గ్రామ అవాసంలోని రామకృష్ణపురం 164/ఎ నూతనంగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సోమవారం చండూరు ఆర్డీవో డి. సుబ్రహ్మణ్యం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేయనున్న సౌకర్యాలను అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నరేందర్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ నాగరాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

...పొనుగోటి అంజన్‌రావు

<u>*నాంపల్లి,18మార్చి,ప్రభాతవార్త:*</u>



బాలల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాష్ట్ర బాలల హక్కుల కమీషన్ సభ్యుడు పొనుగోటి అంజన్‌రావు అన్నారు. నాంపల్లి మండల కేంద్రంలోని గాంధీజి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌ను సోమవారం ఆయన సందర్శించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని,ఆపదలో ఉన్న చిన్నారులను కాపాడేందుకు జిల్లా చైల్డ్ లైన్ పని చేస్తుందన్నారు. 1098కి ఫోన్ చేయడం ద్వారా సత్వర న్యాయం అందుతుందన్నారు.స్వేచ్ఛాయుత వాతావరణంలో పెరిగిన పిల్లలకు ఆలోచనా శక్తి పెరుగుతుందని,పిల్లలు ఎలాంటి దుష్ప్రభావాలకు లోను కాకుండా తల్లిదండ్రులు,సంరక్షకులు చూడాలని సూచించారు.బాలందరికి అన్ని హక్కులు ఉంటాయని తెలిపారు.వారు స్వేఛ్ఛాయుత వాతావరణంలో ఎదుగుతూ బాగా చదివి ఉన్నత లక్ష్యాలతో భావిభారత పౌరులుగా ఎదగాలని ఆశించారు.ఈ కార్యక్రమంలో ఎన్వీఈఆర్‌టీ సభ్యులు డాక్టర్ సయ్యద్ మతిన్ అహ్మద్, మండల విద్యాధికారి గురువారావు,జిల్లా బాలల హక్కుల కమీషన్ సభ్యులు ఈద భాస్కర్, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ ,ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు, డైరెక్టర్లు సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు,ప్రిన్సిపాల్ బంధనాదం, సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మోకాలు మార్పిడి చికిత్స విజయవంతం

... చండూరులో మొదటిసారిగా....

...గగన్ హాస్పిటల్ వైద్య బృందం

...ప్రశంసించిన ప్రజలు






**చండూరు,18మార్చి,ప్రభాతవార్త:** గగన్ హాస్పిటల్ వైద్యబృదం చండూరు పట్టణంలో మొట్టమొదటిసారిగా 50 సంవత్సరాల వయసు కల మహిళలకు మోకాలు శస్త్ర చిక్సిత విజయవంతంగా నిర్వహించి ప్రజల మన్ననలు పొందారు గగన్ హాస్పిటల్ వైద్య బృందం.అతితక్కు ఖర్చుతో మండల,పరిసర ప్రాంత ప్రజలకు ఆసుపత్రి వైద్యులు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు.ఇందులో భాగంగా మండల కేంద్రంలో గల గగన్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌లో సోమవారం 50 సంవత్సరాల వయస్సకలిగిన మహిళలకు ఆర్థోపెటిక్ వైద్యులు టి.మల్లిఖార్జున్, ఉమామహేశ్వర్, నవీన్‌లు మోకాలు మార్పిడి శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చండూరు పట్టణ ప్రజలు వైద్యులను, హాస్పిటల్ నిర్వాహకులను, సిబ్బందిని అభినందించారు.




## ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు

<u>*చింతపల్లి,18మార్చి,ప్రభాతవార్త:*</u>

మండల కేంద్రంలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పరీక్షా కేంద్రానికి వచ్చిన విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీలు చేసి సిబ్బంది లోనికి అనుమతించారు.మొదటి రోజు పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. పరీక్షా కేంద్రాలు మాతృశ్రీ స్కూల్, మోడల్ స్కూల్, జెడ్పీహెచ్ఎస్‌లలో పరీక్ష ప్రారంభంకాగా, మొత్తం విద్యార్థులు 588మంది హాజరు కానుండగా,నలుగురు విద్యార్థులు గైర్హాజరు అయ్యారు.పరీక్షా కేంద్రాలవద్ద 144 సెక్షన్ విధించారు.సమీపంలోని జీరాక్స్ సెంటర్‌లను మూసివేయించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పరీక్షా కేంద్రాలలో జిల్లా పరీక్షల విభాగం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.



# కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుంటా

**ఎన్నికల్లో బిఆరెస్ అభ్యర్దులను గెలిపించాలి;**
**మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**

*రామన్నపేట, మార్చి18 ప్రభాతవార్త*

బిఆరెస్ పార్టీ కార్యకర్తలు ఎవరూ అధైర్యపడవద్దని కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుంటానని నకిరెకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య భరోసానిచ్చారు. సోమవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు పరిపాలనను గాలి కొదిలేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, రైతులకు అందించాల్సిన రైతుబంధు డబ్బులు ఇంత వరకు వారి అకౌంట్లలో జమ చేయలేదని విమర్శించారు. బిఆరెస్ పార్టీ నాయకులను గ్రామాల్లో అక్రమ కేసుల్లో ఇరికించి పోలీసులు ఇబ్బంది పెడుతున్నారని, ఇటివంటి కేసులకుఎవరూ భయపడవద్దని తప్పుడు కేసులు పెడుతున్నవారిని పార్టీ లీగల్ సెల్ ద్వారా న్యాయపోరాటం చేద్దామని,రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో పార్టీ అభ్యర్దిని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎం.పి.పి కన్నెబోయిన జ్యోతిబలరాం, సింగిల్విండో చైర్మన్ నంధ్యాల భిక్షంరెడ్డి, పోషబోయిన



మల్లేశం, ఎం.పి.టీ.సిలు గొరిగె నర్సింహ, వేమవరం సుధీర్‌బాబు, దోమల సతీష్, గాదె పారిజాత, ఎం.డి ఆమేర్, బందెల రాములు, కంభంపాటి శ్రీనివాస్, బొక్కా మాధవరెడ్డి, నీల దయాకర్, సాల్వేరు అశోక్, బత్తుల వెంకటేశం, పున్న వెంకటేశం, అప్పం లక్ష్మీనర్సు, కోళ్ళ స్వామి, బంజర యాదయ్య, కూనూరు ముత్తయ్య, ఎం.డి ఇనాయత , జాధ సంతోష్, మిర్యాల మల్లేశం, బొడ్డు అల్లయ్య, సల్ల సత్యప్రకాష్, బత్తిని మహేష్, ముక్కాంల నరెందర్, కోళ్ళ కిషన్, ఆవుల నరెందర్, నోముల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ కిసాన్ న్యాయ్ రైతుల జీవితాల్లో వెలుగులు

**: అలుగుబెల్లి**



**కేతేపల్లి, మార్చి 18, ప్రభాతవార్త:** రాబోయే లోక్‌సభ ఎన్నికల సందర్భంగా రాహుల్ గాంధీ ప్రకటించిన కిసాన్ న్యాయ్ రైతుల జీవితాల్లో వెలుగులు రైతులు పండించిన పంటలకు మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తాం, రైతుల కోసం శాశ్వత రుణమాఫీ కమీషన్ ఏర్పాటు, పంటభీమా సొమ్ము 30 రోజుల్లో నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమ, వ్యవసాయ పరికరాలపై జిఎస్‌టి ఎత్తివేస్తా, రైతులకు న్యాయం జరిగేలా కొత్త ఎగుమతి దిగుమతి విధానం తీసుకొస్తాం అని రాహుల్ గాంధీ ప్రకటించారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదు. దేశంలో రైతులకు ఖర్చు ఎక్కువ రాబడి తక్కువ, సారవంతమైన మట్టి కనుమరుగు అవడం, కలుషిత నీళ్ళు నీటి కొరత, పురుగుల బెడద, వన్యప్రాణుల దాడులు, నాణ్యమైన విత్తనాల కొరత, కూలీల కొరత, ఇంకా ఇతర ఆర్థిక సామాజిక పర్యావరణ అంశాల నేపథ్యంలో రైతులు చాలా నష్టపోతున్నారు. వీటిని దృష్టిలో పెట్టుకొని రైతుల మేలుకొరకు రాహుల్ గాంధీ కిసాన్ న్యాయ్ ప్రకటించారని విలేకరుల సమా వేశంలో తెలిపిన కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ అలుగు బెల్లి మహేందర్ రెడ్డి తెలిపారు. దేశంలోని రైతులందరూ ఆలో చించి కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కొరకు కృషి చేయాలని కోరుతున్నామని తెలియజేశారు.

# పకడ్బందీగా పది పరీక్షలు

*నార్కట్‌పల్లి, మార్చి 18 ప్రభాతవార్త*

సోమవారం ప్రారంభమయిన పదవ తరగతి వార్షిక పరీక్షలను మండలంలోని నియమిత పరీక్షా కేంద్రాలలో పకడ్బందీగా నిర్వహించినట్లు స్థానిక ఎంఈఓ కుకుట్ల నర్సింహ్మా తెలిపారు.మండలంలో మొత్తం 5 పరీక్షా కేంద్రాలలో పరీక్షను నిర్వహించారు. నార్కట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 179 మంది, అమ్మనబోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 78 మంది, బ్రాహ్మణవెల్లెంల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 80 మంది, ఎస్‌పిఆర్ హైస్కూల్‌లో 220 మంది, శ్రీచేతన పాఠశాలలో 139 మంది విద్యార్థినీ విద్యార్థులు మొత్తం 696 మంది అందరూ హాజరయ్యారని ఆయన తెలిపారు.ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటను జరుగ కుండా అన్ని ఏర్పాట్లు చేశామని, తగిన బందోబస్తు మరియు అధికారుల పర్యవేక్షణలో పరీక్షలను నిర్వహించినట్లు తెలిపారు.

# సమస్యలను త్వరలో తీరుస్తానన్న కోమటిరెడ్డి

*నార్కట్‌పల్లి, మార్చి 18 ప్రభాతవార్త*



తమ గ్రామ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అదే విధంగా గ్రామంలోని విశేషాలను తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాల మరియు సినిమాటోగ్రఫీ శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి మండలంలోని ఎ.పి.లింగోటం గ్రామ ఆపద్ధర్మ సర్పంచ్ నూకల శంకర్ వివరించారు.దీనిపై ఆయన సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే తానను గ్రామంలో పర్యటించి అన్ని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.వారి వెంట జిల్లా కాంగ్రెస్ యూత్ నాయకులు కొరివి శివరాం, ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకులు గట్టిగుండ్ల రవి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శంభులింగేశ్వర స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు

*నార్కట్‌పల్లి, మార్చి 18 ప్రభాతవార్త*



ఇటీవలి ప్రాచుర్యంలోకి వచ్చిన మండలంలోని అతి పురాతన క్షేత్రం చిన్న నారాయణ పురం గుట్టపైన వెలసిన స్వయంభువు శ్రీ ముద్ద శంబులింగేశ్వర స్వామి సన్నిధిలో సోమవారంను పురస్కరించుకుని స్వామి వారికి పంచామృత అభిషేకములు, ప్రత్యేక పూజార్చనలు నిర్వహించారు.కోరిన కోరికలను తీరుస్తూ భక్తుల కొంగుబంగారంగా ఉన్న స్వామి వారిని దరి శ్ంచుకోడానికి చుట్టుప్రక్కల ప్రాంతాలనుండి భక్తులు అధిక సంఖ్యలో తరలి వస్తున్నారు.ప్రతి సోమవారం, విషిష్ట సందర్భాలలో విశేష పూజలను నిర్వహిస్తున్నారు.కోరిన కోరికలు తీరిన భక్తులు ఆలయ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలను కూడా అందిస్తున్నారని నిర్వాహకులు తెలిపారు.చిన్ననారాయణపురం, కొండపాకగూడెం మరియు ఇతర గ్రామాల ప్రజలు స్వామి వారిని దర్శించుకున్నారు.

# ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు

*చిట్యాల, మార్చి 18, ప్రభాతవార్త:*

చిట్యాలలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. సోమవారం జరిగిన తెలుగు పరీక్షకు ఒక విద్యార్థి గైర్హాజరు అయ్యారు. చిట్యాలోని మూడు పరీక్షా కేంద్రాలకు 473 మంది విద్యార్థులకు గాను 472 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని ఎంఈఓ నరసింహ తెలిపారు.




# రైతులకు నష్టపరిహారం చెల్లించాలని వినతిపత్రం అందజేత

*చిట్యాల, మార్చి 18, ప్రభాతవార్త:*



నీరులేక పంటలు ఎండిపోతున్న రైతులకు ప్రభుత్వం తగిన నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని రైతు సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు బొంతల చంద్రారెడ్డి, బండ శ్రీశైలంలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రైతు సంఘం, సిపిఎం మండల నాయకుల ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కరువు వల్ల, నీరులేక బోరు బావులు ఎండిపోయి, వరి పంట పొలాలు ఎండిపోయి రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లిందని పంట నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. పెట్టుబడి రాక రైతులు అప్పుల బాధ భరించలేక పోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు ఐతరాజు నర్సింహ్మా, సిపిఎం రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను, మండల నాయకులు శీలా రాజయ్య, రైతు సంఘం నాయకులు లడే రాములు, దేశబోయిన స్వరూప, అరూరి శంభయ్య, మామిడి రాములు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.


# వ్యవసాయ బ్యాంకును ఏర్పాటు చేయాలి

*నార్కట్‌పల్లి, మార్చి 18 ప్రభాతవార్త*

అన్ని వసతులు ఉండి, స్థానిక భౌగోళిక అవసరాలు ఉన్న అక్కెనపల్లి గ్రామంలో వ్యవసాయ బ్యాంకును ఏర్పాటు చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్ము యాదయ్య కోరారు.సోమవారం జిల్లా వ్యవసాయ బ్యాంకు ముఖ్యకార్యనిర్వహణాధికారిని కలిసి ఆయన విజ్ఞప్తి చేశారు.క్లస్టర్ గ్రామమైన అక్కెనపల్లి మరియు అసిఫ్ నహర్ ప్రాంతమైన ఈ గ్రామంలో గతంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం ఉందని, అలాగే శాశ్వత భవనం కూడా ఉన్నదని కానీ దీనిని నార్కట్‌పల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకారం సంఘంలో విలీనం చేశారని తెలిపారు.ఇటువంటి గ్రామంలో వ్యవసాయ బ్యాంకును ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు.

# గొర్రెల పెంపకందారుల సంఘం అద్యక్షునిగా మల్లయ్య

*రామన్నపేట, మార్చి18 ప్రభాతవార్త*



మండలంలోని కొమ్మాయిగూడెం శ్రీకృష్ణ గొర్రెల పెంపకందారుల సంఘం నూతన అద్యక్షునిగా తిరుపాల మల్లయ్యయాదవ్‌ను ఎన్నుకున్నారు. సోమవారం కులసంఘం నాయకులు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోగా కార్యదర్శిగా బెల్లి లింగస్వామి, ఉపాధ్యక్షులుగా రేపాక లింగస్వామి, డైరెక్టర్లుగా సాగర్ల శేఖర్, బుర్ర శ్రీశైలం, మచ్చ మహేష్, జాల చంద్రయ్య, దగ్గుల మారమ్మ. జెల్లెల లలితలను ఎన్నుకున్నారు.

# నల్లగొండ వార్త

# జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలి: వైద్యాధికారి నరేష్



- గరిడేపల్లి జనాలను పట్టి పీడిస్తున్న మాయ జ్వరాలు

- గరిడేపల్లిలో ఇంటింటికి వైద్యబృందం

- 43మంది సిబ్బందితో 1370 ఇండ్లు పరిశీలన

గరిడేపల్లి, మార్చి 18 ప్రభాతవార్త : మండల కేంద్రమైన గరిడేపల్లిలో ఇటీవల రకరకాల జ్వరాలతో జనం ఇబ్బంది పడుతున్నారు. జ్వరం వచ్చి రెండు రోజుల్లో తగ్గిన అనంతరం విపరీతమైన కీళ్ల నొప్పులు, చేతులు, నడుములు, కాళ్ల నొప్పుల బారిన పడి గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో పరిస్థితి తెలుసుకున్న గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ నరేష్ ఆధ్వర్యంలో సోమవారం 43 మంది వైద్య సిబ్బంది, ఏఎన్ఎమ్‌లు,ఆశా వర్కర్లతో ఇంటింటి సర్వే నిర్వహించారు.సుమారు 8మందితో ఒక బ్యాచ్‌ను ఏర్పాటు చేసి గరిడేపల్లిలోని 1370 ఇండ్లకు వెళ్లి కుటుంబ సభ్యుల పరిస్థితిని తెలుసుకున్నట్లు మండల వైద్యాధికారి డాక్టర్ నరేష్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు గత వారంరోజుల క్రితం స్థానిక ఎస్‌సికాలనీలో,గౌడ్స్ బజారులో మెడికల్ క్యాంపులు కూడా నిర్వహించినట్లు తెలిపారు. ప్రస్తుతం అనేక మంది జ్వరపీడితులు ఉన్నారని, చాలా మంది జ్వరం బారిన పడి తగ్గిందని అనంతరం నొప్పులతో బాధపడుతున్నారని తెలిపారు. బాధితులందరికి స్థానిక పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక వైద్యశిబిరాన్ని ఏర్పాటుచేసినట్లు తెలిపారు.కొన్నివీధులలో మురుగుకాల్వలు అపరిశుభ్రంగా ఉన్నాయని, వాటిని పరిశుభ్రం చేయాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించినట్లు తెలిపారు. కొన్ని మురుగు కాల్వల నుంచే తాగునీటి పైపులున్నాయని వాటిని వెంటనే తొలగించి బయట నుంచి పైపులైన్ వేసి తాగునీటిని సరఫరా చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. గ్రామ ప్రజలు కూడా ప్రతి ఇంటిలో మంచినీటిని వేడి చేసి చల్లార్చి తాగాలని సూచించారు. కొద్దిరోజులు ఇలా తాగటం వల్ల అనేక వ్యాధుల నుంచి బయట పడవచ్చని తెలిపారు. గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రక్త పరీక్షలు అన్ని చేయబడుతాయని, ప్రజలు ఏదైనా సమస్య వచ్చినప్పుడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి వస్తే ఉచితంగా అవసరమైన రక్త పరీక్షలు చేస్తామని తెలిపారు. జ్వర పీడితులకు అవసరమైన చికిత్స, మందులను ఉచితంగా అందిస్తామని ప్రతిరోజు సుమారు 50 నుంచి 70 మంది రోగులు ఆరోగ్యకేంద్రానికి వస్తున్నారని ఆయన తెలిపారు. గరిడేపల్లి గ్రామప్రజలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రస్తుతం జ్వరంతో బాధ పడుతున్న 7గురి రక్త నమూనాలు సేకరించినట్లు తెలిపారు. వారి పలితం రాగానే అవసరమైన చికిత్సను అందిస్తామని తెలిపారు.వేసవికాలం దృష్టిలో పెట్టుకుని ప్రతిరోజు గ్రామస్తులు అధికంగా తాగునీటిని సేవించాలని కోరారు. కార్యక్రమంలో వైద్యాధికారితో పాటు వైద్య ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎమ్‌లు, సూపర్‌వైజర్లు, ఆశా వలంటీర్లు,ల్యాబ్ టెక్నీషియన్ తదితరులు పాల్గొన్నారు.





## శ్రీరాముని అలంకారంలో హనుమంత వాహన సేవలో యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహుడు

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త : యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి క్షేత్రంలో వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం యాదగిరిశుడు శ్రీరామ అలంకారంలో హనుమంత వాహన సేవలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నిత్య ఆరాధనలను అనంతరం శ్రీ స్వామివారు శ్రీరామ అలంకారం గావించి హనుమంత వాహన సేవలో వజ్రవైడూర్యాలు ధరించి భక్తులకు దర్శనమిచ్చారు. మాడవీధులలో ఊరేగించారు. ప్రధానాచార్యులు నల్లన్ తీగల్ లక్ష్మీనరసింహాచార్యులు యాజ్ఞాచార్యులు ఉప ప్రధానార్చకులు అర్చక బృందం పారాయనీకులు ఆలయ అధికారులు భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఉన్నారు. సాయంకాలం నిత్యా ఆరాధనల అనంతరం శ్రీ స్వామి అమ్మవారు గజవాహన సేవలో తిరు కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి బయలుదేరారు. పాంచరాత్ర ఆగమన శాస్త్ర ప్రకారం రాత్రి శ్రీ స్వామివారి తిరు కళ్యాణోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూం ప్రారంభం

-వివిధ సమస్యల సత్వర పరిష్కారం

-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

ప్రభాతవార్త సూర్యాపేట: జిల్లాలో లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూంను ప్రారంభించామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్ బి.ఎస్.లత, సీఈఓ అప్పారావుతో కలిసి ఎలక్షన్ ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ సెల్ నందు సి.విజిల్, 1950 కాల్ సెంటర్, సువిదా పర్మిషన్స్, ఎన్‌జీఆర్‌పీఎస్ పోర్టల్ అలాగే పీడబ్ల్యూడీ సాక్షన్ యాప్ అందుబాటులో ఉంటాయని అన్నారు. జిల్లా ప్రజలు లోక్ సభ ఎన్నికల్లో పలు సమస్యలు జరిగే సంఘటనలు పై సత్వరమే పరిష్కార దిశగా సంబంధిత యాప్‌ను అందుబాటులో ఉంచాలని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కంట్రోల్ రూమ్ నందు సిబ్బందికి విడతల వారీగా విధులు కేటాయించామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ సుదర్శన్ రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస రాజు, ఈడీఎం గఫ్పార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సంకల్ప సిద్ధి శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రత్యేక పూజలు

అర్చకుల వేద ఆశీర్వచనం

స్వామివారి నమూనా విగ్రహంతో సత్కరించిన ఆలయ ట్రస్టీలు



రాజాపేట ప్రభాతవార్త: రాజాపేట మండలం రేణిగుంట రెవెన్యూ గ్రామ పరిధిలో నూతనంగా నిర్మించిన ఆలయంలో సోమవారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ సభ్యులు డప్పు చప్పుళ్లతో వేదమంత్రోచ్ఛారణలతో ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రాణ ప్రతిష్ఠ మూర్తిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో అష్టోత్తర పూజలు చేసిన అనంతరం నిర్వాహకులు శాలువాతో సత్కరించారు. ఆలయ ముఖమండపంలో వేద ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందించగా, ట్రస్ట్ సభ్యులు శ్రీ స్వామివారి నమూనా విగ్రహాన్ని అందజేసి సత్కరించారు. ఆలయ ప్రాంగణాన్ని ఆలయ నిర్మాణాన్ని పరిశీలించి ఆనందం వ్యక్తం చేశారు. బీర్ల ఐలయ్య వెంట ఆలయ ట్రస్ట్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# చైర్మన్ పదవికి రాజీనామా చేసిన రజిని



తిరుమలగిరి, మార్చి 18, ప్రభాతవార్త:- సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి మున్సిపల్ చైర్ ర్సన్ పోతరాజు రజని తన పదవితో పాటు 5వ వార్డ్ కౌన్సిలర్ పదవికి



సోమవారం రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను జిల్లా కలెక్టర్‌కు పంపారు. కాగా మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్‌లపై బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు కాంగ్రెస్, బీజేపీ పార్టీలు అవిశ్వాసం కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతి సమర్పించి తీర్మాన పత్రం అందజేసిన విషయం విధితమే. జిల్లా కలెక్టర్ ఈ నెల 20వ తేదీన అవిశ్వాసం తేదీని ప్రకటించారు. ముందుగానే చైర్‌పర్సన్ చైర్మన్ పదవికి కౌన్సిలర్ పదవికి రాజీనామా చయడం మున్సిపాలిటీలో రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు

నిడమనూరు, మార్చి 18, ప్రభాతవార్త :

పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయని ఎంఈవో బాలునాయక్ అన్నారు. టీఎస్ఎంస్ నిడమనూరు పాఠశాలలో 170 మంది విద్యార్థులకు గాను 169 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, ఒక విద్యార్థి పరీక్షకు గైర్హాజరయ్యారు. జడ్పీహెచ్ఎస్ నిడమనూరు పాఠశాలలో 191 మంది విద్యార్థులకు గాను 191 మంది విద్యార్థులు హాజరయ్యారు. జడ్పీహెచ్ ముకుందాపురం పాఠశాలలో 60 మందికి 60 మంది హాజరయ్యారు. మొత్తం 421 మంది విద్యార్థులకు గాను 420 మంది విద్యార్థులు హాజరయ్యారని ఎంఈవో తెలిపారు.

# నయనానందకరం శ్రీ లక్ష్మీనరసింహుని పరిణయోత్సవం



## తిలకించి తరించిన భక్తజన సందోహం

### మొదటి రోజే ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా అతి ముఖ్యఘట్టమైన శ్రీ స్వామివారి తిరుకళ్యాణోత్సవ వేడుకలు సోమవారం రాత్రి అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. ప్రధానాలయం కొత్తగా నిర్మాణం జరిగిన అనంతరం రెండవ సారిగా శ్రీ స్వామివారి బ్రహ్మోత్సవాలు కళ్యాణోత్సవం జరగడంతో ఎంతో శోభను సంతరించుకుంది. ప్రధానాలయం ఉత్తర రాజగోపురం ముందు మాడవీధిలో ప్రత్యేక మంటపాన్ని ఏర్పాటు చేసి ఈ వేడుకను నిర్వహించారు. రాత్రి 8:30 గంటలకు శ్రీ స్వామివారు గజవాన సేవలో ఊరేగుతూ మాడవీధుల గుండా భక్తుల జయ జయ ద్వానాల మధ్య కళ్యాణ మంటపానికి చేరుకున్నారు. రాత్రి 8:45 గంటలకు కళ్యాణ తంతు ప్రారంభమైంది. ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను ఈనెల 11వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు, మంత్రులు, పలువురు ప్రముఖులు సమర్పించారు. ఆలయ ప్రధాన అర్చకులు నల్లని తీగల్ లక్ష్మి నరసింహ చార్యులు ఇతర ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణలతో కళ్యాణ తంతును నిర్వహించారు. ఈ కార్యక్రమ వ్యాఖ్యాతగా ధరూరి రామానుజాచార్యులు వ్యవహరించారు. కొండపైన 14 ఎకరాల్లో భూ వైకుంఠాన్ని తలపించేలా విద్యుత్తు దీపాలు పచ్చని తోరణాలు పూలమాలలతో అలంకరించారు. కళ్యాణ ఘట్టంలో ముఖ్యమైన విశ్వక్సేన ఆరాధన, కన్యాదానం, రక్షాబంధనం, రాత్రి 9:45 గంటలకు జరుగగా అనంతరం యజ్ఞోపవేతం, మంగళసూత్రధారణ తలంబ్రాలు, కార్యక్రమాల సమయంలో భక్తులు జయ జయ ద్వారాలు చేస్తూ తమ భక్తిని చాటుకున్నారు. ప్రభుత్వం తరపున దేవాదాయ శాఖ తరపున యాదాద్రి దేవస్థానం తరపున పట్టు వస్త్రాలు సర్వాభరణ అలంకారాలు రాత్రి 10 గంటలకు సమర్పించారు. 10:10 గంటలకు కన్యాదాన కార్యక్రమం, 10:15 గంటలకు జీలకర్ర బెల్లం ప్రధాన ఉత్సవ కార్యక్రమం భక్తుల జయ జయ ద్వానాల మధ్య నిర్వహించారు. కళ్యాణోత్సవంలో అతి ముఖ్య ఘట్టమైన మాంగల్య ధారణ కార్యక్రమం 10:18 గంటలకు పుష్పమాలల అలంకరణ, ఇతర కార్యక్రమాలను శాస్త్రోత్తంగా జరిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అర్చకులు శాస్త్రోప్తంగా పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం కళ్యాణ తంతును నిర్వహించారు. భద్రాద్రి ఆలయం నుండి పేద పండితులు పట్టు వస్త్రాలు తలంబ్రాలను తీసుకొచ్చి సమర్పించారు. మంత్రులకు పలువురు ప్రముఖులకు వేద ఆశీర్వచనాలు చేశారు. కళ్యాణోత్సవంలో ప్రత్యక్షంగా పరోక్షంగా పాల్గొన్న భక్తజనులందరూ జన్మదన్యంగా భావించి శ్రీ స్వామివారి అమ్మవార్లను స్మరించుకున్నారు. సాయంత్రం 5 గంటల నుండి పోలీసులు ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. కళ్యాణోత్సవం సందర్భంగా బాణాసంచాల్చి సంబరాలు జరుపుకున్నారు.

### శ్రీస్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించిన ప్రముఖులు

శ్రీయాదగిరిగుట్టలో బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారి కళ్యాణానికి పట్టువస్త్రాలను దేవాదాయ శాఖ కమీషనర్ ఎం.హనుమంతరావు, నల్గొండ జిల్లా ఇంచార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సినీ ఫోటోగ్రఫీ, ఆర్ఎంబీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ,నల్గొండ జిల్లా కలెక్టర్ హరిచందన సమర్పించారు.













# శ్రీ లక్ష్మీ నరసింహస్వామి పుణ్యక్షేత్రాన్ని సందర్శించిన డిఫెన్స్ కాలేజ్ బృందం



**గుండాల/భువనగిరి ప్రభాతవార్త:** శ్రీ యాదగిరి లక్ష్మి నరసింహస్వామి పుణ్యక్షేత్రాన్ని నేషనల్ డిఫెన్స్ కాలేజీ, న్యూఢిల్లీ ద్వారా దేశ, విదేశాలకు చెందిన 16 మంది మెంబర్ల బృందం మేజనర్ జనరల్ ఏ.కె.సింగ్ ఆధ్వర్యంలో స్టడీ టూర్ ఎకనామిక్ సెక్యూరిటీ సోమవారం స్వామివారిని దర్శించుకుంది. జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే, డిప్యూటీ పోలీస్ కమీషనర్ రాజేశ్ చంద్ర వారికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, యాదగిరిగుట్ట దేవస్థానం కార్యనిర్వహణ అధికారి ఎ.భాస్కరరావు, భువనగిరి ఆర్‌డిఓ అమరేందర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## నల్లగాండ గడ్డపై కాషాయ జెండాను ఎగురవేస్తాం

### బిజేపి నల్లగొండ పార్లమెంట్ అభ్యర్ధి సైదిరెడ్డి



**నల్లగొండ అర్బన్, మార్చి 18, ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికల్లో బీజేపికి దేశవ్యాప్తంగా 400కు పైగా సీట్లు రావడం ఖాయమిన, నల్లగొండ గడ్డపైన కాషాయ జెండాను ఎగరవేస్తామని బిజేపి నల్లగొండ పార్లమెంట్ అభ్యర్ధి శానంపూడి సైదిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని బిజేపి జిల్లా కార్యలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, రాష్టంలో జీజేపికి బలం పెరిగిందని, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల బలం తగ్గిందన్నారు. దేశంలో మూడోసారి ప్రధానమంత్రి మోడీ నేతృత్వంలో బీజేపి ప్రభుత్వ రావడం ఖాయం అని దీమా వ్యక్తం చేశారు. దేశాల అద్యక్షులు ప్రదాని మోడీని కలిసేందుకు క్యూ కడుతున్నారని తెలిపారు. రాష్టంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుతుందని ఆచరణలో శూన్యం అని విమర్శించారు. దేశంలో బిజేపి హవా నడుస్తుందని యావత్ దేశం మోడీ మూడోసారి ప్రదాని కావాలనీ కోరుతుందని తెలిపారు. రాష్టంలో కాంగ్రెస్ వంద రోజుల పాలనలో పురోగతిలేదని ఆరు గ్యారెంటీల స్కీం అబద్దాల స్కీం అడ్డగోలు హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. నల్లగొండ పార్లమెంట్‌లో త్వరలో చక్కటి మేనిఫెస్టోతో ప్రజల్లోకి వెళ్తానని చెప్పారు. విలేకరుల సమావేశంలో బిజేపి జిల్లా అద్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి, నాగార్జున సాగర్ నియోజకవర్గ నాయకురాలు కంకణాల నివేదిత రెడ్డి మరియ తదితరులు పాల్గొన్నారు.

## పంటలు ఎండిపోతున్న పట్టించుకోని అసమర్థ ప్రభుత్వం

### మాజీ మంత్రి జగదీష్ రెడ్డి



**నల్లగొండ అర్బన్, మార్చి 18, ప్రభాతవార్త:** జిల్లాలో పంటలు ఎండిపోయి రైతులు బోరున విలవిస్తున్నా పట్టించుకోని అసమర్ధ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని మాజీ మంత్రి, సూర్యపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మండిపడ్డారు. సోమవారం నల్లగొండ మండలం అన్నపర్తి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డితో కలిసి ఎండిన పంట పొలాలను, నిమ్మ తోటలను జగదీష్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా అన్నదాతలతో ముచ్చటించి వారి బాధలను అడిగి తెలుసుకున్నారు. మూసి ప్రాజెక్టు కింద నీరు అందించే అవకాశం ఉన్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరింస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాగార్జునసాగర్ ఆయకట్టులో కూడా ఎగువ ఉన్న నారాయణపురం ఆల్మట్టి డ్యామ్ నుండి నీటిని తెప్పించి రైతులకి అందించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఏ గ్రామానికి వెళ్ళిన ఎండిన పంట పొలాలే దర్శనమిస్తున్నాయని, రైతులు పెట్టిన పెట్టుబడులన్నీ మట్టిలో కలిసిపోయి రైతులు విలపిస్తున్నారిన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క మంత్రి ఎమ్మెల్యే, అదికారులు కూడా రైతుల వంక కన్నెత్తి చూడట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మంత్రులకు రాజకీయాలు, అక్రమ వసూళ్ళు, దందాలు తప్ప రైతుల గోడు పట్టట్లేదని అన్నారు. జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు ప్రగల్భాలు పలకడం తప్పా దేనికి పనికిరారని విమర్శించారు. ఆ మంత్రులకు ఎంతసేపు రాజకీయాలు చేయడం తప్ప రైతుల సంక్షేమం పట్టదని పేర్కొన్నారు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి కరువుపై సర్వే చేయించి, నష్టపోయిన రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలని జగదీష్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

## -అదనపు కలెక్టర్ శ్రీనివాస్

*మిర్యాలగూడ, మార్చి 18 ప్రభాతవార్త*

వరి ధాన్యం కొనుగోలులో రైస్‌మిల్లర్లు అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ హెచ్చరించారు. సోమవారం మిర్యాలగూడ రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో అధికారులు, మిల్లర్లతో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. మిర్యాలగూడ పరిధిలో మొత్తం 87 రైస్‌మిల్లులు ఉండగా 65 మిల్లుల్లో మాత్రమే ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు సమాచారం ఉందని, మిగిలిన అన్ని మిల్లులు రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయాల్సిందేనని అదేశించారు. ధాన్యం కొనుగోలులో తాళాలు, పచ్చిగింజ, తరుగు పేరుతో రైతుల పట్ల ఇబ్బందులకు గురిచేస్తే మిల్లులను సీజ్ చేస్తామన్నారు. మద్దతు ధరకు తగ్గకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. సివిల్‌సప్లయ్, రెవిన్యూ అధికారులు మిల్లు పాయింట్ల వద్ద పరిస్థితిని ఎప్పకటిప్పుడు సేకరించి రైతులు ఎలాంటి అసౌకర్యం లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమా వేశ ంలో డిఎస్ఓ , అర్డీఓ శ్రీనివ ాస్‌రావు, ఎడిఎ పోరెడ్డి నాగమణి, సివిల్‌సప్లయ్‌జిల్లా మేనేజర్ నాగేశ్వర్‌రావు, తప ాశీల్దార్ హరిబాబు, రైస్‌మిల్లర్లు గౌరు శ్రీనివాస్, బోగవెల్లి వెం కటర మ ణచౌదరి, కర్నాటి రమేష్, సివిల్‌సప్లయ్ డిటి జావిద్, అర్ఐ సురేందర్ పా ల్గొన్నారు.



## ఏబిసిడబ్ల్యూఓపై విచారణ జరపాలి

## ఎస్ఎఫ్ఐ

*మిర్యాలగూడ, మార్చి 18 ప్రభాతవార్త*

బిసి సంక్షేమ హాస్టళ్లలో వర్కర్ల నియామకంలో అక్రమాలపై కలెక్టర్ విచారణ జరపాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నరేష్, ఖమ్మంపాటి శంకర్‌లు డిమాండ్ చేశారు. సోమవారం మిర్యాలగూడ బాలికల బిసిహాస్టల్ ఎదుట సైదానాయక్ అధ్వర్యంలో ధర్నా చేసి మాట్లాడారు. ఏబిసిబిడబ్ల్యూఓ కృష్ణవేణి, వేణు, ఏజెన్సీ బాధ్యులు గోపాల్‌రెడ్డిలు మాలాది రూపాయలు లంచాలు తీసుకొని జిల్లా వ్యాప్తంగా బిసి హాస్టళ్లలో 62మంది వర్కర్లను అక్రమ పద్దతిలో నియమించారని అరోపించారు. బాధ్యులపై విచారణ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కార్యదర్శి కుర్రా సైదానాయక్, రమేష్, ప్రసన్న, రవి, అశోక్, వీరన్న, కవిత, కళ్యాణి, భూమిక, సానియా, అనిత, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## అన్ని మిల్లులు ధాన్యం కొనాల్సిందే: ఎమ్మెల్యే బిఎల్‌అర్

*మిర్యాలగూడ, మార్చి 18 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పరిధిలో ఉన్న అన్ని రైస్‌మిల్లులు ధాన్యం కొనుగోలు చేయాల్సిందేనని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. సోమవారం మిల్లర్స్ అసోసియేషన్ భవన్‌లో మిల్లు యాజమానులు సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. వరి కోతలు ఉపందుకున్నందున అసోసియేషన్ పరిధిలో అన్ని మిల్లులు మద్దతు ధరకు ధాన్యం కొనాలని అదేశించారు. ధాన్యం కొనుగోలు చేయని మిల్లులపై చర్యలు తీసుకుంటామన్నారు. ధాన్యం దిగుమతులు వేగవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి), రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, మిల్లర్స్ యాజమానులు పాల్గొన్నారు.

## కామర్స్ ఫెస్ట్‌లో విజేత విద్యార్థుల ప్రతిభ

*మిర్యాలగూడ, మార్చి 18 ప్రభాతవార్త*



మహాత్మాగాంధీ యూనివర్సిటీలో తెలంగాణ కామర్స్ అసోసియేషన్ నిర్వహించిన కామర్స్ ఫెస్ట్‌లో మిర్యాలగూడ పట్టణంలోని విజేతడిగ్రీ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. జస్ట్ ఏమినిట్ కంపిటీషన్లో వై.లక్ష్మిప్రసన్న ప్రథమ బహుమతి సాధించగా బిజినెస్క్విజ్లో అర్చన ప్రతిభచాటింది. విజేత డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ తెడ్ల ధనుంజయ, అధ్యాపక బృందం కె.మధు, కె.ప్రభాకర్, బి.జ్యోతి, ఎస్.సంధ్య,జి. సైదాచారిలు లక్ష్మిప్రసన్న, స్వప్న, సాదియ, బాలాజీ, స్వామిలను సోమవారం ప్రత్యేకంగా అభినందించారు.

## పదవ తరగతి విద్యార్థులకు మజ్జిగ పంపిణీ

*శాలిగౌరారం ప్రభాతవార్త:*

మండుతున్న ఎండలలో పరీక్షలు రాసే పదవ తరగతి విద్యార్థులకు ఉపశమనం కలగడానికి చైత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లను శాలిగౌరారం డిప్యూటీ తహసిల్దార్ మహ్మద్ అబ్దుల్ సత్తార్, ఫౌండేషన్ చైర్మన్ యంగలి రామకృష్ణ గౌడ్‌లు పంపిణీ చేశారు. మండలంలోని శాలిగౌరారం జడ్పీ స్కూల్, గీతాంజలి స్కూల్, మాదారం జడ్పి స్కూల్‌లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాలలోని 350 మంది ఎస్ఎస్‌సీ విద్యార్థులకు మజ్జిగ ప్యాకేట్లను వారు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పరీక్షలు ముగిసేంతవరకు ప్రతిరోజు విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసి వారి దాహార్తిని తీరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధి బుడిగె శ్రీనివాసులు, బందపెల్లి కొమరయ్య గౌడ్, చింత ధనుంజయ్, మాదారం ఎంపీటీసీ నోముల జనార్దన్, యంగలి రాంబాబు, బొల్లికొండ గణేష్, జోలం రమేష్, చిల్లంశెట్టి సాయి గణేష్, చీమల శ్రవణ్, తహసిల్దార్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ వంటెపాక రాంబాబు, రికార్డు అసిస్టెంట్ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.






## సామాజిక దృక్పదంఅలవర్చుకోవాలి

*త్రిపురారం,18మార్చి,ప్రభాతవార్త:*



విద్యార్థులు విద్యార్థి దశనుండే సామాజిక స్పృహతో కూడిన అంశాలను నేర్చుకుని సామాజిక దృక్పదం అలవర్చుకోవాలని ధర్మఫౌండేషన్ సభ్యులు మద్దెల నవీన్ అన్నారు.సోమవారం మండలంలోని బెజ్జికల్, కొణతాలపల్లి ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు పరీక్ష సామగ్రిని పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సిద్ధాంతి కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పటిష్టత కొరకు తమ ఫౌండేషన్ పని చేస్తుందని ఈ అవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని,మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కొణతాలపల్లి తాజా మాజి సర్పంచ్ జొన్నలగడ్డ వెంకట్‌రెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు దశరథ, జబ్బర్, ఫౌండేషన్ ఉపాధ్యక్షులు నర్సింగ్,స్వాతి,సైదులు,శీనయ్య,తదితరులు ఉన్నారు.

## పది పరీక్షలు ప్రారంభం

*త్రిపురారం,18మార్చి,ప్రభాతవార్త:*

పదవ తరగతి వార్షిక పరీక్షలు సోమవారం ప్రారంభం అయ్యాయి.ఈ నెల 18నుండి ఎప్రిల్ 2 వరకు నిర్వహించే పదవ తరగతి వార్షిక పరీక్షలను మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,కంప సాగర్ ఆదర్శ పాఠశాల పరీక్షా కేంద్రాలలో మండలంలోని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలకు చెందిన 395 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు చీఫ్ సూపరిండెంట్లు గణేష్,సత్యనారాయణ రెడ్డిలు తెలిపారు. పరీక్షా కేంద్రాలలో ఎలాంటి అసౌకర్యం లేకుండా విద్యార్థులందరూ పరీక్షలు రాసినట్లు వారు తెలిపారు. సెక్టోరియల్ అధికారి వంగూరి వీరయ్య పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు.సిసి కెమెరాల పర్యవేక్షణలో సెల్‌ఫోన్ నిషేధిత ప్రాంతాలుగా ఉన్న పరీక్షా కేంద్రాలలో ప్రశాంతంగా పరీక్ష నిర్వహించినట్లు వెల్లడించారు.

## చేతివృత్తుల అభివృద్ధికి పిఎంవిశ్వకర్మ

*మిర్యాలగూడ, మార్చి 18 ప్రభాతవార్త*

ప్రధానమంత్రిమోదీ విశ్వకర్మ యోజన పథకం ద్వారా చేతివృత్తిదారులు అర్థికంగా అభివృద్ధి చెందవచ్చని బిజెవైఎం మండల కార్యదర్శులు జంగిలి రవికుమార్‌యాదవ్, చౌగాని వెంకన్న, ఉపాధ్యక్షులు అశోక్‌కుమార్‌లు అన్నారు. విశ్వకర్మ యోజన పథకం మొదటి విడత లబ్దిదారుల వారం రోజుల టైలరింగ్ శిక్షను సోమవారం వారు మిర్యాలగూడలో ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ పథకం ద్వారా 18 రకాల చేతివృత్తిదారులకు ప్రయోజనం కలుగుతుందని, అర్హులంతా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.



# పదవ తరగతి పరీక్ష ప్రశాంతం

## పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన అధికారులు

పెన్‌పహాడ్,18మార్చి,(ప్రభాతవార్త):

పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారంనుండి ప్రారంభంకాగా మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ,యుపిఎస్ పాఠశాలల్లో రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది.కాగా మొదటి రోజు జరిగిన తెలుగు పరీక్ష ప్రశాంతంగా ముగిసింది.జెడ్పీహెచ్ఎస్ సెంటర్‌లో 230మంది విద్యార్థులకు 228 మంది హాజరైనట్లు,ఇద్దరు గైర్హాజరు అయ్యారని,యుపిఎస్ పాఠశాలలో నిర్వహించిన పరీక్షా కేంద్రంలో 95 మందికి అందరూ హాజరైనట్లు ఎంఈవో నకరకంటి రవి తెలిపారు.అంతకుముందు పరీక్షా కేంద్రాలకు హాజరవుతున్న విద్యార్థులను ముందస్తుగా తనిఖీ చేసి పరీక్ష హాల్లోకి పంపించారు.ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాలను స్క్వాడ్ అధికారులు తహసీల్దార్ మందబి



మహేందర్‌రెడ్డి,ఎంపిడివో వెంకటేశ్వర్‌రావు,ఎస్ఐ పెరిక రవీందర్‌లు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఎవరు కూడా మాస్ కాపీకి పాల్పడవద్దని,సక్రమంగా పరీక్షలు రాయాలని సూచించారు.స్థానిక సిబ్బంది విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సూ పర్వైజ పాల్గొన్నారు.

# మూసి కాలుష్య నివారణకు చర్యలు చేపట్టాలి

## -సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు

మోత్కూరు ప్రభాతవార్త:

మూసీనది కాలుష్య నివారణ సమస్యలపై, రాష్ట్ర సదస్సు సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్‌లో జరిగింది. మోత్కూరు మండలం నుండి సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ఆ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. బీమాలింగం కాల్వ ద్వారా, వెల్పర్తి, పల్లెర్ల, కూరెళ్ళ, పాలడుగు, దత్తప్పగూడెం, పొడిచేడు గ్రామాలకు వరకు ముషి కలుషిత నీరు వస్తుందని తెలిపారు. మూషినీరులో వ్యర్థల, కలుషితం కారణంగా, పండించిన పంటలు, చెర్వుల్లో చేపలు, ప్రశుగ్రాసం, త్రాగునీరు, లాంటివి అనేకం కాలకూట విషంగా మారుతున్నాయని అన్నారు. భూగర్భ జలాలు కలుషితం కారణంగా ప్రజలు అనారోగ్యం పాలై, అనేక రోగాల బారిన పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం మూసి కాలుష్య నివారణకు



చర్యలు చేపట్టాలని కోరారు. బస్వాపురం ప్రాజెక్ట్ ద్వారా ఫైల్వాన్ పురం చేర్వును మినీ రిజర్వాయర్‌గా చేసి, వెల్పర్తి, పల్లెర్ల, కూరెళ్ళ, పాలడుగు చెర్లకు గోదావరి జలాలను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

## .అప్పు ఇచ్చిన వ్యక్తి వేధింపుల వల్లే మృతి చెందాడని

## కుటుంబ సభ్యుల ఆరోపణ

## మృత దేహాన్ని ఇంటిముందు ఉంచి ఆందోళన

పెన్‌పహాడ్,18మార్చి,(ప్రభాతవార్త):

వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని అన్నారం బ్రిడ్జి వద్ద గ్రామ శివారులో చోటు చేసుకుంది.స్థానికులు,కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ మండలం బి అన్నారం(బొర్రాయిపాలెం) గ్రామానికి చెందిన ఆవుల కోటయ్య(50) అన్నారం బ్రిడ్జి గ్రామానికి చెందిన పర్వతం చంద్రయ్య వద్ద గత 3 సంవత్సరాల క్రితం లక్ష రూపాయలు అప్పు తీసుకుని ఇవ్వకపోవడంతో గత నెల రోజుల క్రితం కోటయ్య స్వగ్రామానికి చంద్రయ్య వచ్చి అప్పు చెల్లించే వరకు తనతో పాటు రావాలని చెప్పి తీసుకువెళ్లి తన ఇంట్లో పనులు చేయించుకుంటున్నాడు.ఈ క్రమంలో కోటయ్య సోమవారం రోజు ఉదయం గ్రామ శివారులోని లింగాల రోడ్డు వైపు ఉన్న వేపచెట్టుకు ఉరి వేసుకుని మృతి చెందాడు.గమనించిన స్థానికులు యజమాని చంద్రయ్యకు తెలియజేయడంతో ఘటనా స్థలానికి చేరుకున్న చంద్రయ్య కోటయ్య కుటుంబ సభ్యులకు విషయం ఫోన్‌ద్వారా తెలిపారు .కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకుని కోటయ్య మృతిపై అనుమానం వ్యక్తం చేశారు.తాము అప్పు చెల్లిస్తామని చెప్పినప్పటికీ చంద్రయ్య కోటయ్యను వేధింపులకు గురి చేశాడని,వేధింపులవల్ల మృతి చెందాడని కుటుంబ సభ్యులు ఆరోపించారు. మృత దేహాన్ని చంద్రయ్య ఇంటిముందు ఉంచి ఆందోళన చేపట్టారు. కోటయ్య కుమారుడు శేఖర్



పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఘటనాస్థలానికి చెరుకున్న ఎస్ఐ పెరిక రవీందర్ మృతుడి కుటుంబ సభ్యులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామి ఇవ్వడంతో ఆందోళ నసద్దుమణిగింది. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృత దేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించారు.మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# బీజేపీ పార్టీతోనే దేశ అభివృద్ధి సాధ్యం

ఆలేరు ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని బీజేపీ మండల అధ్యక్షుడు పూజారి కుమారస్వామి అన్నారు. సోమవారం ఆలేరులోని కమలమ్మ జనార్దన్ గార్డెన్‌లో బీజేపీ పార్టీ నూతన మండల కమిటీ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, నరేంద్ర మోడీ చేసిన సంక్షేమ పథకాలు ప్రతి గడపగడపకు వివరించి కమలం గుర్తుకు ఓటు వేసి అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం నూతన కమిటీగా మండల ప్రధాన కార్యదర్శిగా అంకిరెడ్డి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా మాస పేట రాజు గౌడ్, సూదగాని సురేష్, కంతి రవి, కార్యదర్శులుగా పరిదే కరుణాకర్, నేరెళ్ల రాజు, కార్యవర్గ సభ్యులుగా ఆయిల్ కృష్ణ గంధమల్ల రమా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు భోగ శ్రీనివాస్, లక్ష్మి జాలపు సురేందర్ రెడ్డి, తీరాల శంకర్, వడ్డేపల్లి కిషన్, పరశురాము, కిషోర్, సందీప్, దూడల నాగేష్, జి.శంకర్, స్వామి, భరత్, కృష్ణ, హరి, మధు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# సూర్యాపేట వార్త

## ప్రశాంతంగా ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు

అడ్డగూడూరు ప్రభాతవార్త:

ప్రశాంతంగా ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు మొదటి రోజైన సోమవారం తెలుగు సబ్జెక్ట్ పేపర్ పరీక్ష సజావుగా సాగింది. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రానికి 181 మంది విద్యార్థులకు 181 మంది విద్యార్థులు హాజరైనట్లు విద్యాధికారి శ్రీధర్ తెలిపారు.

## పది పరీక్షలు ప్రారంభం

మోతె,18మార్చి,(ప్రభాతవార్త):



పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభంకాగా మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని మామిళ్ల గూడెం గ్రామంలోని వివిధ ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలకు చెందిన పదవ తరగతి విద్యార్థులు సోమవారం ప్రథమ పరీక్ష తెలుగు రాయడానికి పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు.ఇన్విజిలేటర్లు విద్యార్థులను తనిఖీ చేసి కేంద్రంలోకి అనుమతించారు. పరీక్షకు ఒక విద్యార్థి గైర్హాజరు అయినట్లు ఎంఈవో గోపాల్‌రావు తెలిపారు.పరీక్షా కేంద్రాలను ఎమ్మార్వో సంఘమిత్ర తనిఖీ చేసి బయటి వ్యక్తులకు కేంద్రాలలోనికి అనుమతించవద్దని,మాల్ ప్రాక్టీస్ జరుగకుండా చూడాలని చీఫ్‌లకు సూచించారు.కేంద్రాల వద్ద ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.పరీక్ష జరుగుతున్నంతసేపు జీరాక్స్ సెంటర్‌లను తెరవవద్దని నిర్వాహకులను ఆదేశించారు.

## .నివాళులర్పించిన నాయకులు

పెన్‌పహాడ్,18మార్చి,(ప్రభాతవార్త):

మండల కేంద్రానికి చెందిన సిపిఎం నాయకులు ఒగ్గు వెంకన్న అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. ఆయన మృతి పట్ల సిపిఎం నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. మండల కార్యదర్శి రణపంగ



కృష్ణ,జిల్లా కమిటీ సభ్యులు చిన్నపంగి నరసయ్య,వీరబోయిన రవిలు సోమవారం వెంకన్న మృత దేహాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పివిప్లవ వందనాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒగ్గు వెంకన్న నిత్యం ఎర్ర జెండా కోసం పరితపించేవారని,పార్టీలో బుల్లెట్ లాంటి నాయకుడని కొనియాడారు.ఆయన మృతి పార్టీకి, కుటుంబ సభ్యులకు తీరనిలోటని అన్నారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు.సంతాపం తెలిపినవారిలో గ్రామ నాయకులు సైదులు,శంకర్, లింగయ్య, తదితరులు ఉన్నారు.

# శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో భజన

### -ప్రసాద వితరణ చేసిన బుస్సా రమేష్, శీలం అశోక్ రెడ్డిలు

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేటలో హరే రామ హరే కృష్ణ ఏక నామ సంకీర్తన భావంతో సాంప్రదాయంగా శ్రీరామ శ్రీకృష్ణ నామ జప యజ్ఞం సోమవారం రాజాపేటలో ఉత్సాహంగా సాగింది. అత్యంత మహిమగల అతి పురాతన కోరిన కోరికలు తీర్చే శ్రీరామకృష్ణ సాయి మందిరంలో రాత్రి శతకోటి హరే రామ నామ సంకీర్తన కార్యక్రమం సందర్భంగా శ్రీరామ శ్రీకృష్ణ నామస్మరణతో మార్మోగింది. సామూహికంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా రాజాపేటలోని శ్రీరామకృష్ణ సాయి మందిరంలో అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షనలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో భజన జరిగింది. రాత్రి 7 గంటలకు ప్రారంబం అయిన ఈ కార్యక్రమం గంటసేపు జరుగగా ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాడిశెట్టి సత్యనారాయణ, బిర్రు శ్రీనివాసులు, బిర్రు భాగ్య లక్ష్మి, గౌటే బాలరాజు, పెద్ది సంతోష్, బెజగం శేఖర్, నంగునూరు రాజు, నాళ్ల శేఖర్,



చామకూర భద్రయ్య, కటకం లక్ష్మణ్, ఆడెపు శేఖర్, ఉప్పల స్వప్న, ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ట మూర్తులకు మంగళహారతి సమర్పించారు. భక్తులకు ఆశీర్వచనం చేసే తీర్థప్రసాదాలను అందజేశారు. జిల్లా విద్యాశాఖలో ఉద్యోగం చేస్తున్న బుస్సా రమేష్, రాధిక కుటుంబ సభ్యులు, సోమవారం గ్రామానికి చెందిన న్యాయవాది శీలం అశోక రెడ్డి కుటుంబ సభ్యులు ప్రసాదం పంపిణీ చేశారు. అర్చకులు అష్టోత్తర పూజలు చేయగా ఆలయ నిర్వాహకులు కృతజ్ఞతలు చెప్పారు.

## గట్టు నిఖిల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షా పాడ్స్ పంపిణీ

*తుర్కపల్లి ప్రభాతవార్త:*

తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రం వద్ద 175 మంది పదవ తరగతి విద్యార్థులకు, రాంపూర్ మోడల్ స్కూల్ పరీక్షా కేంద్రం వద్ద 195 మంది పదవ తరగతి విద్యార్థులకు గట్టు నిఖిల్ ఫౌండేషన్ ఆధ్వరనంయలో విద్యార్థులకు పరీక్షా పాడ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గట్టు ఫౌండేషన్ చైర్మన్ గట్టు తేజస్వి నిఖిల్ మాట్లాడుతూ.. పదవ తరగతి విద్యార్థులు పరీక్ష పాడ్స్‌ను సద్వినియోగం చేసుకొని ఎక్కువ మార్కులతో ఉత్తీర్ణత సాధించి మండలానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. రాబోవు కాలంలో విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు.



ఈ కార్యక్రమంలో మాదాపురం మాజీ ఉపసర్పంచ్ సీత రాజు, నాయకులు భూసాని వెంకటేష్, జూకంటి శ్రీకాంత్, మహాదేవుని భాను ప్రకాష్, ఎరుకల శ్రీకాంత్, పనగట్ల శ్రీకాంత్, గుంటి సాయి, పులొల్ల లక్ష్మీకాంత్, భాస్కర్, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రాంపూర్ గ్రామంలో గల మోడల్ స్కూల్‌లో పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా చీఫ్ కస్టోడియన్ ఆఫీసర్స్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో 175 మంది విద్యార్థులకు 175 మంది హాజరైనట్లు, మోడల్ స్కూల్‌లో 195 మంది విద్యార్థులకు 195 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంచినట్లు తెలిపారు. విద్యార్థులు మొదటిరోజు పరీక్షను విజయవంతం రాసినట్లు తెలిపారు.

## ప్రశాంత వాతావరణంలో ప్రారంభమైన ఎస్ఎస్‌సీ పరీక్షలు

*వలిగొండ ప్రభాతవార్త:*

ఎస్ఎస్‌సీ వార్షిక పరీక్షలు సోమవారం ప్రశాంత వాతావరణంలో ప్రారంభమైయ్యాయి. మండలంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గాయత్రి ఆంగ్ల మాధ్యమ పాఠశాల, పవిత్రాత్మ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పరీక్ష కేంద్రాలు ఎర్పాటు చేయడం జరిగింది. శ్రీ వెంకటేశ్వర పాఠశాలలో 200 మందికి 200 మంది, గాయత్రి పాఠశాలలో 153 మందికి 152 మంది, పవిత్రాత్మ పాఠశాలలో 177 మందికి 176 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాసారు.



## గిరిజన కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్‌కు సత్కారం

*రాజాపేట ప్రభాతవార్త:*



యాదాద్రి భువనగిరి జిల్లా గిరిజన కాంగ్రెస్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన ఆదివాసీ రాష్ట్ర అధ్యక్షులు తేజావత్ బెల్లయ్య నాయక్‌కి గిరిజన ఆదివాసీ రాష్ట్ర అధ్యక్షులు తేజావత్ బెల్లయ్య నాయక్‌కి గిరిజన కోఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్మెంట్స్ కార్పొరేషన్ చైర్మన్ నియకమైన సందర్భంగా తన నివాసంలో కలిసి ఘనంగా సన్మానించారు. యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి ఎస్టీ సెల్ అధ్యక్షులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీకి అండగా నిలిచి. దేశ భావి ప్రధాని రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో కాశీ నుండి కన్యాకుమారి వారకు తన వెంట ఉండి యత్రని విజయవంతం చేయడంలో తను ఎంతో కృషి చేశారన్నారు. 20 సంవత్సరాలు తండాలు గ్రామపంచాయతీ కోసం పోరాటం చేసి ఏర్పాటు చేసేవరకు ఉద్యమం చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ గుర్తించి ఈ పదవీ నియమించిందని, తెలంగాణ గిరిజన పక్షాన సిఎం రేవంత్ రెడ్డికి, మంత్రి వర్గానికి, మా ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆదివాసీ గిరిజన సెక్రటరీ రాజు నాయక్, అన్ని మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు, మాన్య నాయక్, క్రాంతి నాయక్, పాట్టు నాయక్, నరసింహా నాయక్, రాజేందర్ నాయక్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి భువనగిరి వార్త

## మండల కేంద్రంలో మొదటి పరీక్షకు వంద శాతం హాజరు

*మోటకొండూరు ప్రభాతవార్త:*

మోటకొండూరు పదవ తరగతి వార్షిక పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. తొలిరోజు మం డల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 227 మంది వి ద్యార్థులకు 100 శాతం హాజరైనట్లు అధికారులు తెలిపారు.

## నగరి ప్రీతంకు ఘనంగా సన్మానం

*గుండాల ప్రభాతవార్త:*



ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమింపబడిన నగరి ప్రీతం కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర దళిత విభాగం కన్వీనర్ పులిగిల్ల బాలయ్య ఆధ్వర్యంలో జిల్లా, రాష్ట్ర కమిటీ సభ్యులు పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ భూ సంరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ మైసయ్య, భువనగిరి మాజీ మండల అధ్యక్షులు ఎర్రకలమ్మ శ్రీరాములు, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కోట స్వామి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు సుక్క స్వామి, కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి బొల్లెపల్లి అశోక్, జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ సిహెచ్.మల్లేష్, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు భాగయ్య, మేడ్చల్ జిల్లా కన్వీనర్ సిరిపంగి శ్రీహరి, పులిగిల్ల కార్తీక్ తదితరులు అభినందనలు తెలిపారు.

## కార్యకర్త కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ ఆర్థిక చేయూత

*ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:*



యూత్ కాంగ్రెస్ మండల నాయకులు చిత్తర్ల అనిల్ గౌడ్ నానమ్మ చిత్తర్ల రామక్క అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి పార్థివ దేహానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య బీర్ల ఫౌండేషన్ సహకారంతో మృతురాలి కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాకారాన్ని అందించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, గౌడ సంఘం అధ్యక్షులు పంజాల నర్సయ్య గౌడ్, నాయకులు ఎద్దు వెంకన్న, రంగ శ్రీను, చెరుకు శ్రీను, ఎలగందుల మహేష్, మొలుగూరి రాజు, గుండెగానీ కిరణ్, బుడిద మహేష్, తొండల అనిల్, యాస సుభాష్, లోడి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గాలికుంటు వ్యాధి టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



ఉచిత గాలికుంటు వ్యాధి టీకాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ జనార్ధన్ కోరారు. సోమవారం తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో ఉచిత గాలికుంటు వ్యాధి టీకాల కారయ్క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్స్ ఎన్.శేఖర్, వి.శేఖర్, గోపాలమిత్ర సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చెరువు,కుంటలలో ఉన్న పూడిక తొలగించి హద్దులు ఏర్పాటు చేయాలి

## - మంత్రి ఉత్తమ్‌ను కోరిన మత్స్య కార్మికసంఘం నాయకులు

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 18 (ప్రభాతవార్త)

హుజూర్‌నగర్ పట్టణ పరిధిలో ఉన్న చెరువు, కుంటలలో పూడిక తొలగించి హద్దు రాళ్ళను ఏర్పాటు చేయాలని కోరుతూ మత్స్య కార్మిక సంఘం నాయకులు సోమవారం హైదరాబాద్‌లో పౌరసరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి వినతిపత్రం ద్వారా కోరారు. ఈ సందర్భంగా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షులు శీలం శ్రీను, కార్యదర్శి చింతకాయల రాములు మాట్లాడుతూ... హుజూర్‌నగర్‌లోని ఊర చెరువును మినిట్యాంక్ బండ్‌గా నిర్మించేందుకు గతంలో నిధులు విడుదలైనాయని ఈ పనులను పూర్తిస్థాయిలో త్వరితగతిన నిర్మించేలా చూడాలన్నారు. అలాగే పట్టణంలోని అల్లకసింగారి కుంట, బట్టరవారికుంట, పోతిరేనికుంట, ఊరచెరువు, తుమ్మకుంటలు పూర్తిగా



పూడిక నిండి కుంచించుపోయాయని తెలిపారు. వెంటనే ఈ చెరువుల్లో పూడిక తొలగించడమే కాకుండా చెరువు సరిహద్దులు ఏర్పాటు చేసి వాటిని కాపాడాలని ఈ సందర్భంగా మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మామిడి నర్సయ్య, చింతకాయల మల్లయ్య, శీలం వెంకన్న, ములకలపల్లి సీతారాములు, ములకలపల్లి గోపమ్మ, చింతకాయల యశోధ, తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ ఎన్నికల అధికారుల నియామకం

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 18 (ప్రభాతవార్త)

హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్‌కు త్వరలో జరగబోయే ఎన్నికల నిర్వహణ కోసం ఎన్నికల అధికారులను బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రామిరెడ్డి, అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాస్‌రావులు సోమవారం ప్రకటించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, అధికార ప్రతినిధులు సాముల రామిరెడ్డి, కాల్వ శ్రీనివాస్‌రావులు మాట్లాడుతూ... 26న నిర్వహించే ఎన్నికల కోసం ఎన్నికల ప్రధాన అధికారిగా యంఎస్. రాఘవరావు, సహయ ఎన్నికల అధికారిగా వట్టికూటి అంజయ్యలను బార్ అసోసియేషన్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈనెల 18,19 తేదిలలో నామినేషనులు స్వీకరించి 20న నామినేషన్ల పరిశీలన ఉంట ుందని, 21న నామినేషన్ల ఉపసంహరణ ఉంట ాయని, 26న



సాయంత్రంకౌంటింగ్ ని ర్వహిం చిఎన్నికైన బార్ అసోసియేషన్ కమిటీఫలితాలు తెలియజేయడం జరుగుతుందని తెలిపారు.

# గత ఎంపీలు తట్ట మట్టి పోయలేదు. బలరాం నాయక్

### నేను చేసి అభివృద్ధే కనిపిస్తుంది
### బిఆర్ఎస్, బిజేపి రెండు పార్టీలు మోసం చేస్తాయి
### విలేకరులకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం
### 6గ్యారంటీల అమలే కాంగ్రెస్ పని తీరు
### అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా

మంగపేట మార్చి18, (ప్రభాతవార్త)



గతంలో గెలిచిన ఎంపీలు ఎన్నికల సమయంలోనే ఓట్ల కోసం కనిపించే వారని వారి మొఖం కూడా ఓటర్లకు సరిగ్గా తెలియదని అటువంటి వారిని గెలిపిస్తే అభి వృద్ధి ఏవిధంగా జరుగు తుందని, గతంలో ఎంపీల ుగా గెలి చిన వారు గ్రామాల్లో తట్ట మట్టి పోసింది లేదని, గతంలో నేను చేసిన అభివృద్ధే కనిపిస్తుందని మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్ సోమ ువారం మంగపేట మండల కేంద్ర ంలోని కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో విలేరుల సమావేశంలో తీవ్ర స్థాయిలో విమర్శించారు.తెలంగాణాలో నిధులు, నీళ్ళు, నియామకాల పేరుతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి పేరుతో లక్షల కోట్లు దోచుకుందని నేడు ఏశాఖలో చూసినా వేల కోట్లలో అవినీతి బయట పడుతుందని ఇదా తెలంగాణా ప్రజలు కోరుకుంది, తెలంగాణా పేరుతో సెంటిమెంట్‌ను ఉపయోగించి నిధులు దోచుకున్నారని, లిక్కర్ స్కాంలో ఇరుక్కుని బీఆర్ఎస్ నాయకులు నేడు ఢిల్లీ చుట్టూ తిరుగుతున్నారని బిజేపి, బీఆర్ఎస్ రెండూ ఒకే గూటి పక్షులన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తేట తెల్లమైందని బలరాంనాయక్ ఆరోపించారు. బిజేపి కేంద్రంలో అనేక ప్రజా వ్యతిరేఖ నిర్ణయాలతో సామాన్యుల నడ్డి విరుస్తుందని, దేశ ప్రజలకు ఏదో చేస్తామని వచ్చి నోట్ల రద్దు, జీఎస్టీ లాంటివి ప్రజా వ్యతిరేఖ నిర్ణయాలు తీసుకు వచ్చిందని, రైతులు ఢిల్లీ నడి ఒడ్డున రోడ్డెక్కి ఆంధోళనలు చేస్తుంటే అది మోడీకి కనిపించదని, దేశ సంపదను అధాని, అంబాని లాంటి కార్పోరేట్ కంపెనీలకు ధారాదత్తం చేశారని దేశ సంపద కొందరి చేతుల్లోనే ఉందని విమర్శించారు. బిజేపీ గత 10సంవత్సరాలుగా చూస్తే బిజేపీ యేతర రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ప్రభుత్వాలను కూలదోసి వేరే వారికి సహకరించి బిజేపీ ప్రభుత్వాలను ఏర్పాటు చేశారని ఇదే బిజేపీ మొక్క ఉద్ధేశ మన్నారు. వచ్చే ఎంపీ ఎన్నికల్లో బిజేపీకి, బిఆర్ఎస్‌కు ఓటు వేస్తే మన ఇబ్బందులను మనమే కొని తెచ్చుకున్నట్లు అవుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన 6హామీల్లో ఇప్పటికే కేవలం వంద రోజుల్లో 5అమలు చేశామని ఇదే కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన పని తీరుకు నిర్శన మన్నారు. ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తానని ఆయన ఈసందర్భంగా హామీ ఇచ్చారు. ఎప్పటి నుండో ఉన్న విలేకరులకు ఇంటి స్థలాలు, ఇల్లు ఆసమస్యను నాకు వదిలేయండి ఇందిరమ్మ ఇల్లు, ఇంటి స్థలాలు ఇచ్చే భాధ్యత తనదేనన్నారు ఎంపీ అభ్యర్థిపోరిక బలరాం నాయక్. పాల్గొన్నారు.

## చెక్‌పోస్టుల వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

కేసముద్రం, మార్చి 18, (ప్రభాతవార్త)

పార్లమెంటు ఎన్నికల సందర్భంగా వాహనాల తనిఖీ కొరకు ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతిరావు ఆదేశించారు. మండలంలోని కోరుకొండపల్లి క్రాస్‌రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్‌పోస్టును ఆయన రూరల్ సిఐ సర్వయ్యతో కలిసి సందర్శించారు. ఓటర్లను మభ్యపెట్టేందుకు వాహనాల్లో మద్యం, డబ్బు, ఇతర సామాగ్రి తరలించే అవకాశం ఉన్నందున ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. ఈ సందర్భంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గురించి కూడా ఆయన సమీక్షించారు. వీరి వెంట ఎస్ఐ వంశీధర్ పాల్గొన్నారు.






# 20న బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ సమావేశం

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 18 (ప్రభాతవార్త)

హుజూర్‌నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకుల, కార్యకర్తల సమావేశం హుజూర్‌నగర్ పట్టణంలని మేళ్ళచెర్వు రోడ్డులో గల శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్ నందు ఈనెల 20న బుధవారం 2గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ నాయకులు ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్, మాజీ మంత్రి, సూర్యపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీష్ రెడ్డిలు హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశానికి నియోజవర్గంలోని పార్టీ అధ్యక్ష, కార్యవర్గ, అనుబంధ సంఘాల నాయకులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, డీసీసీబీ డైరెక్టర్లు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, పీఏసీఎస్ చైర్మన్‌లు, రైతు సమన్వయ సమితి సభ్యులు, పార్టీ వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## రక్తదానంతో ప్రాణాలు కాపాడవచ్చు

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 18 (ప్రభాతవార్త)



ఆపదలో ఉన్న వ్యక్తులకు అవస రమైనప్పుడు రక్తదానం అంది ంచడం ద్వారా వారి ప్రాణాలను కాపాడవచ్చు అని సూర్యపేట బ్లడ్ సోల్జర్స్ ఫౌం డేషన్, డిఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్‌లు దగ్గుపాటి బాబురావు, నజీర్ బాబాలు అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన ఎల్లమ్మ అన ారోగ్యంతో సూర్యపేట ఏరియా ఆసుపత్రిలో చికిత్స కోసం రక్తం అవస రమని సంప్రదించడంతో బ్లడ్ డోనర్ నరేష్ ద్వారా రోగికి అవసరమైన రక్తాన్ని అందించడం జరిగిందన్నారు. పేదలకు, వివిధ చికిత్సల కోసం అలాగే రహదారి యాక్సిడెంట్లలో బాధితులకు రక్తం అవసరమైనప్పుడు వెంటనే వారికి తమ సేవలందిస్తున్నట్లు తెలిపారు. రక్తదానంతో మరొక్క జీవితానికి ప్రాణదానం చేయవచ్చు అందుకే ప్రతిఒక్కరు రక్తదానం చేయాలని కోరారు.

# 20న వాహనాల వేలం

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 18 (ప్రభాతవార్త)

హుజూర్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన వాహనాలను ఈ నెల 20న హుజూర్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్‌లో జిల్లా ఎక్సైజ్ అధికారి ఆర్. లక్ష్మానాయక్ ఆధ్వర్యంలో వేలం వేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ నాగార్జున్‌రెడ్డి సోమవారం తెలిపారు. మొత్తం 10వాహనాలను 20తేదిన ఉదయం 10గంటలకు వేలం వేయడం జరుగుతుందని ఈ వేలంలో పాల్గొనదలచిన వారు 19వ తేదిన స్టేషన్ ముందస్తుగా ధరవత్ రుసుము చెల్లి ంచి వేలంలో పాల్గొనాలని తెలిపారు.

## సీనియర్ కాంగ్రెస్ నేత భాస్కర్‌రావుకు పరామర్శ

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 18 (ప్రభాతవార్త)

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భాస్కరుని రామారావును స్థానిక కాంగ్రెస్ నేతలు సోమవారం ఆయన నివాసంలో పరామర్శించారు. ఇటీవల నందిగామలో కుతూరి ఇంటికి వెళ్ళి అక్కడ క్రింద పడడంతో కూడి చేయి విరిగి షోల్డర్ బోన్‌కు గాయమైంది. విషయం తెలుసుకున్న పట్టణానికి చెందిన మాజీ జెడ్పీటీసీ గల్లా వెంకటేశ్వర్లు, మాజీ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పోతుల జ్ఞానయ్య, మాజీ డీసీసీ ఉపాధ్యక్షులు మన్సూర్ అలీ, నాయకులు ముశం సత్యనారాయణ, ఐల వెంకన్న గౌడ్, షేక్ బిక్కన్ సాబ్, భూతం గిరి రజాక్‌బాబాలు ఆయనను పరామర్శించి త్వరగా కోలుకుంటారని తెలిపారు.



# పదవ తరగతి పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఎస్ఐ రామ్మూర్తి

**కొండమల్లేపల్లి, మార్చి 18 ప్రభాతవార్త:**

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఎస్సీ గురుకుల, మటిల్డ హైస్కూల్, నాగార్జున గ్రామర్ హైస్కూల్ జరిగే పదో తరగతి పరీక్ష కేందా్రలను సోమవారం కొండమల్లేపల్లి ఎస్ఐ రామ్మూర్తి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు పటిష్టంగా ఉంటుందని, మాస్ కాపీయింగ్‌కు విద్యార్థిని, విద్యార్థులు పాల్పడకుండా ఆధ్యాపకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పదో తరగతి పరీక్ష కేంద్రాల వద్ద ప్రజలు గుంపులు గుంపులుగా ఉండకూడదని తెలిపారు. పదో తరగతి పరీక్షల నేపథ్యంలో పరీక్ష కేంద్రాల్లో విద్యాశాఖ పూర్తి ఏర్పాట్లు చేసిందని అన్ని కేంద్రాల్లో సీసీ కెమరాలు ఏర్పాటు చేయడంతో పాటు మాల్ ప్రాక్టీస్‌ను కట్టడి చేసేందుకు పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు 144సెక్షన్ విధించినట్లు పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జీరాక్స్ షాపులను ఎగ్జామ్స్ సమయంలో మూసివేసినట్లు తెలిపారు. మరోవైపు పరీక్షా కేంద్రాల తనిఖీ కోసం 144సెక్షన్, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, సిట్టింగ్ స్క్వాడ్స్‌లను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో మంచినీరు అందించడంతో పాటు విదు య్‌త్ సరఫరాలో ఎలాంటి అంతరాయ లేకుండా చూడాలని అధికారులను ఆదేశించామని అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 223మందికి 223, ఎస్సీ గురుకుల పాఠశాలలో 256మంందికి ఒకరు గైర్హాజరు, నాగార్జున గ్రామర్



స్కూల్‌లో 156కు ఒకరు గైరా ్హజరు, మటిల్డా హైస్కూల్‌లో 155మందికి ఇద్దరు గైర్హాజరు అయ్యారని, ఎగ్జామ్ సూపరింటెండెంట్ తెలిపారు. మొదటిరోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని అలన్నారు. ఎస్ఐ రామ్మూర్తితో పాటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సీఎస్ చేరుపల్లి శ్రీనివాస్, ప్రభుత్వ ఎస్సీ గురుకుల పాఠశాల చీఫ్ సూపరింటెండెంట్ రమణమ్మ, నాగార్జున గ్రామర్ స్కూల్ సీఎస్ నరేందర్, మటిల్డ హైస్కూల్ చీఫ్ సూపరింటెండెంట్ సాగర్‌నాయక్, కానిస్టేబుల్ వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎండిపోతున్న పంటలకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలి

**-ఎండిన పొలాలకు ఎకరాకు రూ.25వేల నష్టపరిహారం ఇవ్వాలి**

**-మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య**

**తుంగతుర్తి, మార్చి 18 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పచ్చని పైరులతో అలరారిన పంటలు నేడు సాగునీరు లేక బోర్లలో నీరు అడుగంటి వరి పొలాలు ఎండుతున్న పరిస్థితిని చూసి రైతన్న అప్పుల పాలవుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సాగునీరు అందించడంలో విఫలమైందని, ఏప్రిల్ 10 వరకు సాగునీరు ఇచ్చి ఎండుతున్న పంటలను కాపాడాలని, ఎండిన పంటలకు ఎకరాకు రూ.25వేల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పార్టీలు మారుతున్న నాయకులను చేర్చుకునే దాని మీద ఉన్న శ్రద్ధ ప్రజల సంక్షేమం మీద లేదని అన్నారు. ఈ



సమావేశంలో జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, వైస్ ఎంపీపీ శ్రీశైలం, మండల యూత్ అధ్యక్షులు పోగుల శ్రీకాంత్‌రెడ్డి, గ్రంథాలయ మాజీ చైర్మన్ గోపగాని రమేష్, గోపగాని వెంకన ్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి ఉద్యమ నాయకుడు నర్సింహాకు ఓయూ డాక్టరేట్

**మాడ్గులపల్లి ప్రభాతవార్త:**

తెలంగాణ మలిదశ ఉద్యమ కారుడు, పేదరికాన్ని జయించి మరీ, సామాజిక, సాంస్కృతిక ప్రాంతీయ రాజకీయ అసమానతలను అవసోపన పట్టిన మేధావి మాడుగుల నరసింహకు ప్రతిష్టాత్మక ఉస్మానియా యునివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. నల్గొండ జిల్లా మాడ్గులపల్లి మండల కేంద్రానికి చెందిన నర్సింహా, ప్రాథమిక విద్యాభ్యాసం మాడ్గులపల్లిలో జరిగింది. ఇంటర్మీడియట్, డిగ్రీ శాంతి నికేతన్ కళాశాల మిర్యాలగూడలో, ఎమ్మెస్సీ ఆర్గానిక్ కెమెస్ట్రీ ఉస్మానియా యూనివర్సిటీలో పూర్తి చేసి గేట్, సిఎస్ఐఆర్ ఫెలోషిప్ సాధించి, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ హైదరాబాద్‌లో ప్రిన్సిపాల్ సైంటిస్ట్, డాక్టర్ ఏ.వెంకట నర్సయ్య పర్యవేక్షణలో స్టీరియో సెలెక్టివ్ సింథసిస్, ఆఫ్ లింగ్బ్రిక్ యాసిడ్ డెరివేటివ్స్, సినకాల్ సెట్ అండ్ డెవలప్ మెంట్ ఆఫ్ సింథటిక్ మెథడాలజీస్ అనే అంశంపై పరిశోధన చేసి సమర్పించిన పరిశోధన గ్రంథాన్ని పరిశీలించిన అధికారులు నరసింహకు పిహెచ్‌డి పట్టా అందజేస్తున్నట్లు ప్రకటన విడుదల చేశారు. మాడుగుల నరసింహ విద్యార్థి దశ నుండే చదువుతో పాటు బహుజన ఉద్యమాలలో చురుకుగా పాల్గొనేవాడు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో చురుకుగా పాల్గొంటూనే చదువుకుంటూ ఎంతో మంది పేద విద్యార్థులకు సహాయం చేసి భవిష్యత్ నాయకులకు, అధికారులను తయారు చేసిన మానవతావాది, ఉన్నత విలువలు కలిగిన మాడుగుల నరసింహకు డాక్టరేట్ రావడం పట్ల బీఎస్పీ



మాజీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎస్పీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి, ఐఆర్ ఎస్ అధికారి కె.నాగరాజుతోపాటు కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామస్తులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నరసింహా మాడుగుల మాట్లాడుతూ.. నా తల్లిదండ్రులు, విద్యనేర్పిన గురువులు, నాకు ఎల్లవేళలా అండగా ఉండి ప్రోత్సహించిన స్నేహితులు, గ్రామస్తులందరికీ సదారుణపడి ఉంటానని తెలియజేశారు.

# తిమ్మారెడ్డిగూడెంలో ఘనంగా ఈసీసీఈ దినోత్సవం

**వేములపల్లి ప్రభాతవార్త:**

ఐసీడీఎస్ దామరచర్ల ప్రాజెక్టు వేములపల్లి సెక్టార్ తిమ్మారెడ్డి గూడెం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో సోమవారం ఈసీసీఈ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ తండు నిర్మల ఆధ్వర్యంలో గర్భిణీ, బాలింతతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి అంగన్వాడీ కేంద్రంలో అందిస్తున్న సేవలను వివరించారు. చిన్నారులకు ఆటపాటల నడుమ విద్యబుద్ధులు నేర్పే అమ్మవడి అంగన్వాడీ బడి అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఆయా లింగమ్మ, బాలింతలు, గర్భిణీలు కళ్యాణి, శృతి, లయ, గాయత్రి, మౌనిక తదితరులు పాల్గొన్నారు.



## తుంగతుర్తి వార్త

# ప్రశాంతంగా పది పరీక్షలు

**పెద్దవూర, మార్చి 18 ప్రభాతవార్త:**

పది పరీక్షలు సోమవారం మొదటి రోజు ప్రశాంతంగా జరిగాయి. నాలుగు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని ఎంఈవో బాలునాయక్ తెలిపారు. జీహెచ్ఎస్‌లో 139మంది విద్యార్థులకు 139మంది విద్యార్థులు హాజరైయ్యారు. సేయింట్ జోసఫ్ పాఠశాలలో 170మంది విద్యార్థులకు గాను 170మంది విద్యార్థులు హాజరయ్యారు. జడ్పీహెచ్ఎస్ పెద్దవూరలో 240మంది విద్యార్థులకు గాను 238మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇద్దరు గైర్హాజరు అయ్యారు. న్యూకిడ్స్ పాఠశాలలో 169మంది విద్యార్థులకు గాను 169మంది విద్యార్థులు హాజరయ్యారు. మొత్తం 718మంది విద్యార్థులకు గాను 716మంది విదా ్యర్థులు హాజరయినట్లు, ఇద్దరు విద్యార్థులు గైరా ్హజరు అయ్యారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమరాలను ఏర్పాటు చేశామన్నారు.

# పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**-ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బుర్రు అనిల్‌కుమార్**

**మోత్కూరు ప్రభాతవార్త:**



సోమవారం నుంచి ప్రారంభం అయిన పదవ తరగతి పరీక్షల్లో ఎలాంటి మాస్ కాపీయింగ్‌కు అవకాశంఇ ఇవ్వకుండా అధికారులు నిత్యం పర్యవేక్షణ ఉండాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బుర్రు అనిల్ డిమాండ్ చేశారు. గతంలో పదవ తరగతి పరీక్షల్లో పేపర్ లీక్ లాంటి ఘటనలు జరిగియాని, ఈసారి అలాంటి ఘటనలకు ఎక్కడ అవకాశం ఇవ్వకుండా అధికారులు నిత్యం పర్యవేక్షణ ఉంచి ఇన్విజిలేషన్ నిబంధనలు పకడ్బందీగా ఆదేశాలను అమలు చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు ఇంజ ప్రశాంత్, మహేష్, క్రాంతి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వేములపల్లి మండలంలో ప్రశాంతంగా పది పరీక్షలు

**వేములపల్లి ప్రభాతవార్త:**



మండల పరిధిలో 255 మంది విద్యార్థులకు గాను 2 ఎస్ఎస్‌సి పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మండల విద్యాధికారి ఎం.బాలాజీ నాయక్ తెలిపారు. పది పరీక్షలు పారదర్శకంగా నిర్వహించుటకు రెవెన్యూ పోలీస్ శాఖల సహకారంతో అన్ని ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలలో పని చేయుచున్న సిబ్బంది ఎవరు సెల్ఫోన్ వాడకుండా సెల్ఫోన్ నిషేధిత ప్రదేశంగా ప్రకటించడం జరిగిందని పేర్కొన్నారు. మార్చి 18 నుండి 30వ తేదీ వరకు ఉదయం 9:30 గంటల నుండి 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించబడుతాయని, ఈ సమయంలో మండల పరిధిలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్లు మూసివేయనున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాన్ని 5 నిమిషాలు ఆలస్యంగా వచ్చిన అనుమతిస్తామని, స్వేచ్ఛాయుత వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తల్లిదండ్రులు కౌన్సిలింగ్ నిర్వహించి విద్యార్థులు ఎవరు మానసిక ఒత్తిడికి గురి కాకుండా చూడాలని కోరటం జరిగిందన్నారు. సోమవారం మొదటి రోజు నిర్వహించిన పరీక్షలకు 255 మంది విద్యార్థులకు గాను 253 మంది పరీక్షలకు హాజరు కాగా ఇద్దరు గైర్హాజరు అయినట్లు తెలిపారు.

# ఎంపిఓపై దాడికి ఖండన

*డిండి, మార్చి 18,(ప్రభాతవార్త)*

నాగర్ కర్నూలు జిల్లా కోడేరు మండలం ఎంపిఓపై జరిగిన దాడికి నిరసనగా డిండి మండల కేంద్రంలోని ఎంపీడీవో,ఎంపీవో,పంచాయతీ కార్య దర్శులు మరియు కార్యాలయ సిబ్బంది. నిరసన వ్యక్తం చేయడమైనది. ఈసందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారులు డానియల్ మండల పంచాయతీ అధికారి ఏ.రమేష్ మండల కార్యాలయ సిబ్బంది, ఈజీఎస్ సిబ్బంది మరియు పంచాయతీ కార్యదర్శులు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వంలో అన్ని శాఖల కంటే అత్యధికంగా ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజల ముంగిట్లోకి తీసుకువెళ్లి గ్రామాలను అభివృద్ధి దిశలో నడిపిస్తున్న శాఖ పంచాయతీరాజ్ శాఖ అటువంటి పంచాయతీరాజ్ శాఖలో అతి ముఖ్యమైన మండల పంచాయతీ అధికారిపై మండల పరిషత్ అధ్యక్షులు దాడి చేసి కొట్టడం అమానుషం.పంచాయతీరాజ్ శాఖలో స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు



ఉద్యోగులు అందరూ కలిసికట్టుగా అదేవిధంగా రాష్ట్ర అభివృద్ధికి తన వంతు బాధ్యతలను చేపడుతున్నారు. మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకూడదని దాడి చేసిన ఎంపీపీపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలియజేయడం జరిగింది.పంచాయతీ కార్యదర్శులు ఉపాధిహామీ టెక్నికల్ అసిస్టెంట్స్ సీనియర్ అసిస్టెంట్ శివానందం తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్ కుటుంబానికి మిత్రుల చేయూత

*కట్టంగూర్,మార్చి 18,(ప్రభాతవార్త)*



ఇటీవల అనారోగ్యంతో మరణించిన డ్రైవర్ చెరుకు శంకర్ కుటుంబానికి తమ తోటి డ్రైవర్లు, ఓనర్లు చేయుతన అందించారు. ఈమేరకు వారందరూ కలిసి సేకరించిన రూ.22వేల నగదును సోమవారం చెరుకు శంకర్ భార్యకు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తమ మిత్రుని కుటుంబానికి తమవంతు సహాయం అందించాలన్న సంకల్పంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. ఈ సందర్భంగా వారు చెరుకు శంకర్‌కు ఘనంగా నివాళులర్పించి కుటుంబసభ్యులను ఓదార్చారు. సహాయం అందజేసిన వారిలో చెరుకు రామస్వామి(మదేల్) సేవా సమితి వ్యవస్థాపకులు, మండల కాంగ్రెస్ నాయకులు చెరుకు సైదులు, డీసీఎం ఓనర్ ఒరుగంటి హరిబాబు,చెరుకు కాశీనాథ్(కాశీం), గంట శివ, వీరమళ్ల నగేష్, పలస రాజు, చిత్రవారి అశోక్, రెడ్డిపల్లి వెంకన్న,చెరుకు సైదులు,అమరబోయిన వెంకన్న, చెరుకు మల్లికార్జున్, చెరుకు సత్యం, పోడిచేటి కృష్ణ, వెంకన్న ఇనుపాముల.ఐంటూల నగేష్, గట్టిగొర్ల అంజి,చిక్కుల్ల లింగస్వామి, చిక్కు, సైదులు, నర్సింగ్ శ్రీను, పోడిచేటి కృష్ణ, జంజిరాల కృష్ణ, నడిగోటి కృష్ణ, బొల్లం వెంకన్న,చెరుకు రవి (యోగి), చెరుకు రమేష్, గట్టిగొర్ల రాజు, చిత్రలూరి సైదులు, కొంపెల్లి నాగరాజుగౌడ్, పోడిచేటి శ్రీను, పోడిచేటి లింగయ్య, మంద యడయ్య, గాదగోని వెంకన్న,యర్కల సత్యనారాయణ, చెరుకు రవి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా పేలుడు పదార్థాలు ఉపయోగిస్తున్న వ్యక్తులు రిమాండ్

*వలిగొండ (ప్రభాతవార్త):*



మండలంలో ఆరూర్ గ్రామంలోని వ్యవసాయ భూమిలో బండరాళ్లను తొలగించేందుకు ఎలాంటి అనుమతులు తీసుకోవడం పేలుడు పదార్థాలను ఉపయోగిస్తున్న సమాచారం మేరకు వలిగొండ పోలీసులు దాడిచేసి భూ యజమాని నంగూరి రమేష్ తన భూమిలోని బండరాళ్లు తొలగించేందుకు ఆత్మకూర్ మండలానికి చెందిన కొమ్మరాజుల శ్రీశైలంతో ఒప్పందం చేసుకొని జెలెటిన్ స్టిక్(53) ఉపయోగించే ప్రయత్నంలో వలిపని పట్టుకొని పేలుడు పదార్థాలను ఉపయోగిస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకొని 94/2024/యు/5286, 336 ఆర్/డబ్ల్యూ 34 ఐపీసీ సెక్షన్ క్రింద కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు ఎస్ఐ డి.మహేందర్‌లాల్ తెలిపారు.

# ఎంపీడీవోను సన్మానించిన గ్రామపంచాయతీ యూనియన్ సభ్యులు

*తుర్కపల్లి (ప్రభాతవార్త):*



తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయిని గ్రామపంచాయతీ యూనియన్ తరపున సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్షుడు పల్లెపాటి లక్ష్మీనరసింహ, ఉపాధ్యక్షుడు ఎరుకల స్వామి గౌడ్, ప్రధాన కార్యదర్శి కసరబోయిన శ్రీశైలం యాదవ్, కోశాధికారి తోటి కృష్ణ, ప్రచార కార్యదర్శి బూసి శేఖర్, కార్యవర్గ సభ్యులు పలుగుల ప్రశాంతి, ధనావత్ మల్లేష్, భువనేశ్వరి పాల్గొన్నారు.

# నేడు రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్

*డిండి, మార్చి 18,(ప్రభాతవార్త)*

రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ విధానం ద్వారా రైతు వేదికల నుండి రైతులతో వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు నేరుగా మాట్లాడే కార్య క్రమంలో భాగంగా నేడు ఉదయం 10 గంటలకు రైతు వేదిక కొండ మల్లేపల్లి యందు సమావేశం నిర్వహించబడును ఈ వీడియో కాన్ఫరెన్స్ నందు వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి ప్రస్తుతం వరి పంట సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తల వివిధ యాజమాన్య పద్ధతుల గూర్చి డాక్టర్ బి.శ్రీనివాస్ ప్లాంట్ బ్రీడింగ్ శాస్త్రవేత్త ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం జగిత్యాల గారు రైతులకు వివరిస్తారన్నారు. అనంతరం రైతుల యొక్క సందేహాలను తీర్చడం జరుగుతుందని, తరువాత ఆయిల్ పామ్ సాగులో తీసుకోవాల్సిన మెలకువలు గూర్చి డాక్టర్ రాజశేఖర్ డీన్ ఆఫ్ అగ్రికల్చర్ శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ ఉద్యానవన విశ్వవిద్యాలయం వివరించ డంతోపాటుగా రైతుల సందేహాలను తీర్చడం జరుగుతుం మండల వ్యవసాయాధికారి సిహెచ్ నాగేశ్వరరావు వెల్లడించారు. చివరగా వేసవిలో వివిధ కూరగాయపంటల్లో వాడదగు పురుగుమందుల వివరాల గూర్చి డాక్టర్ కే.కవిత ప్రిన్సిపల్ సైంటిస్ట్ ఎంటమాలజీ వివరిస్తారని తదుపరి రైతుల యొక్క సందేహాలను నివృత్తి చేయడం జరుగుతుందన్నారు. చివరగా ప్రతి మంగళవారం నిర్వహించే వీడియో కాన్ఫరెన్స్లో రైతులకు క్షేత్రస్థాయిలో అవసరమగు వీడియో కాన్ఫరెన్స్ టాపిక్ ల గూర్చి చర్చించడం జరుగుతుందన్నారు. కావున ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో రైతులు పాల్గొని వివిధ పంటలకు సంబంధించిన సాగు పద్ధతులను నేర్చుకోవాల్సిందిగా రైతులకు సూచించారు.

# రజకసంఘానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

*నేరేడుచర్ల టౌన్ మార్చి 18 (ప్రభాతవార్త)*



రాష్ట్రప్రభుత్వం రజక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని జిల్లా రజక సంఘం నాయకులు చిలకరాజు శ్రీను కోరారు. ఆయన సోమవారం నేరేడుచర్లలో మాట్లాడుతు రజకులపై ప్రభుత్వం వివక్షతకు గురిచేస్తుందని, దేశంలోని పలు రాష్ట్రాల్లో రజకులను ఎస్సి జాబితాలో చేర్చారని, తెలంగాణ రాష్ట్రంలో కూడా ఎస్సి జాబితాలోకి చేర్చాలని కోరారు. రజక కార్పొరేషన్ ఏర్పాటు చేసి పేద రజకులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు కొమ్మరాజు వెంకట్, చిలకరాజు సైదులు,సట్టు వీరయ్య, రెడ్డిపల్లి వినయ్, రెడ్డిపల్లి నాగరాజు, చిలకరాజు నాగరాజు, సట్టు నాగమణి, భువనగిరి నాగలక్ష్మి, కొమ్మరాజు లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పదవతరగతి పరీక్షలు ప్రారంభం

**- ఒక విద్యార్థి గైర్హాజరు**



**నేరేడుచర్ల టౌన్ మార్చి 18 ప్రభాతవార్త** పదవతరగతి పరీక్షల్లో భాగంగా నేరేడుచర్లలో సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. నేరేడుచర్ల, పాలకీడు మండలాల్లోని 19 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన 639 విద్యార్థులు పరీక్షలు రాస్తుండగా, ఒకే ఒక్క విద్యార్థి గైర్హాజరు అయ్యారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 239మంది, శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 189 మంది విద్యార్థులకు వంద శాతం విద్యార్థులు హాజరుకాగా ప్రగతి విద్యాలయంలో 220మంది విద్యార్థులకు 219మంది విద్యార్థులు హాజరయ్యారు. పరీక్ష సమయానికంటె ముందు విద్యార్థులు కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్షల నిర్వహణ సిబ్బంది పరీక్షా కేంద్రాల వద్ద క్షుణ్ణంగా తనికీ చేసి లోపలకి అనుమతించారు. మూడు పరీక్షాకేంద్రాలలో ముగ్గురు చీఫ్ సూపరెంటెండెంట్లు, ముగ్గురు డిఓలు 39మంది ఇన్విజలేటర్లు విధులు నిర్వహించగా మండల విద్యాధికారి చత్రునాయక్ పర్యవేక్షించారు. ఎస్ఐ రవీందర్‌నాయక్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

# బీజేపీ మండల నూతన కార్యవర్గం ఎన్నిక

*భూదాన్ పోచంపల్లి (ప్రభాతవార్త):*

సోమవారం భారతీయ జనతా పార్టీ భూదాన్ పోచంపల్లి మండలం (రూరల్) నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. మండల(రూరల్) అధ్యక్షులుగా గుండ్ల రాజు యాదవ్, ఉపాధ్యక్షులుగా సుర్వి శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బైరు వెంకటేష్ గౌడ్, కార్యదర్శులుగా సిద్దగోని బసవయ్య గౌడ్, కప్పల రవి గౌడ్, ఆవుల మచ్చందర్ యాదవ్, గంగదేవి విజయ్ ముదిరాజ్ తదితరులను ఎన్నుకోవడం జరిగింది.

# రైతులు రైతు వేదికల్లో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ సద్వినియోగం చేసుకోవాలి

*వలిగొండ (ప్రభాతవార్త):*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని 110 రైతు వేదికల్లో ప్రతి మంగళవారం రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా ఉదయం 10 గంటల నుండి 11:30 గంటల వరకు శాస్త్రవేత్తలు పంటల్లో వచ్చే చీడపూడుల నివారణ మెలకువలను వివరించడం జరుగుతున్నందున రైతు ఈ వీడియో కాన్ఫరెన్స్ సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వారు ప్రకటనలో తెలిపారు.

# గాయపడిన మహిళను ఆసుపత్రిలో చేర్పించిన గౌటె లక్ష్మణ్

**రాజాపేట ప్రభాతవార్త:** రాజాపేట మండలం రేణికుంట రెవెన్యూ పరిధిలో ఆదివారం సంకల్ప సిద్ధి శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం, ఉత్సవాలు కార్యక్రమంలో భాగంగా రేణికుంట గ్రామానికి చెందిన ధారా లక్ష్మి, మహిళ గుడిలోనికి పోతున్న సమయంలో మెట్లపై పడిపోయి తలకు, చేతికి గాయం కాగా అక్కడే ఉన్న రాజాపేట మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ గౌటె లక్ష్మణ్ ఆమెను తీసుకొని పక్కనే ఉన్న పిహెచ్‌సి క్యాంప్ శిబిరం దగ్గరకు తీసుకపోయారు. గాయాలకు తాత్కాలిక చికిత్స నిర్వహించి తన కారులో హాస్పిటల్‌కు తరలించి వైద్య సేవలు అందించారు. మీకు ఈయన వెంట మేడిశెట్టి సురేష్ నరిశెట్టి కనకయ్య తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ సుప్రియ వైద్య పరీక్షలు నిర్వహించి, సెలైన్ బాటిల్ ఎక్కించి అవసరమైన మందులను లక్ష్మికి అందజేశారు.

# పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ

### జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన



నల్లగొండ, ప్రభాతవార్త ప్రతినిధి : పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రారంభం కాగా, జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన నల్లగొండ జిల్లా కేంద్రంలోని పలు పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పదవ తరగతి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. ముందుగా జిల్లా కలెక్టర్ సేంట్ ఆల్ఫాన్స్ ఉన్నత పాఠశాలలోని పరీక్ష కేంద్రానికి వెళ్ళి అక్కడ పరీక్షకు కేటాయించిన విద్యార్థులు, హాజరైన వారు, గైర్ హాజరైన విద్యార్థుల వివరాలను పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ కే. బాలరాజులో అడిగి తెలుసుకున్నారు. కాగా ఈ పరీక్ష కేంద్రంలో ఏ.బి రెండు కేంద్రాలు ఏర్పాటు చేయగా, ఏ పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ కేంద్రానికి 200 మంది విద్యార్థులను కేటాయించగా సోమవారం నాటి పరీక్షకు 199 మంది విద్యార్థులు హాజరయ్యారని ఒక్కరు మాత్రమే గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అక్కడ ఉన్న పోలీసు సిబ్బందితో మాట్లాడుతూ పరీక్ష కేంద్రంలోకి ఎట్టి పరిస్థితుల్లో మొబైల్ ఫోన్లను అనుమతించవద్దని, పోలీసు చెకింగ్ జాగ్రత్తగా చేయాలని, పూర్తిస్థాయిలో తనిఖీ చేసిన తర్వాత కేంద్రంలోకి వదలాలని, ఇతరులు ఎవరిని పరిక్ష కేంద్రంలో అనుమతించవద్దని ఆదేశాలు జారీ చేశారు. పదవ తరగతి పరీక్షల నిర్వహణ కోసం జిల్లా వ్యాప్తంగా మొత్తం 109 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా అందులో 107 రెగ్యులర్ పరీక్ష కేంద్రాలు, 2 ప్రైవేటు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 19302 మంది రెగ్యులర్ విద్యార్థులు, 413 మంది ప్రైవేటు విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు ఆయన కలెక్టర్‌కు వివరించారు. జిల్లా విద్యా శిక్షణ సంస్థ ఆవరణలో ఉన్న విద్యాశాఖకు సంబంధించిన పలు భవనాలు ఇతర అంశాలను జిల్లా కలెక్టర్ డీఈవోను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఎలాంటి ఇబ్బందులకు తావివ్వద్దని, అన్ని కేంద్రాలలో అవసరమైన తాగునీరు, ప్రథమ చికిత్స వంటి ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రంలోకి ఎవరు సెల్ఫోన్లు తీసుకురావద్దని చెప్పారు. అలాగే పరీక్ష కేంద్రాల పరిధిలో 144వ సెక్షన్ అమల్లో ఉంటుందని, జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని చెప్పారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేలా చూడాలని ఆమె ఆదేశించారు.



# సమగ్రమైన సమాచారం రూపొందించాలి

### -జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండాగే

గుండాల/భువనగిరి ప్రభాతవార్త: జిల్లా డిజాస్టర్ మేనేజిమెంట్‌పై ఈనెల చివరిలోగా సమగ్రమైన సమాచారం రూపొందించాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సోమవారం కలెక్టరేటు సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర విపత్తుల సంస్థ, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఆధ్వర్యంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జాతీయ విపత్తుల మేనేజిమెంట్‌పై తీసుకోవాలసిన చర్యలను జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జాతీయ విపత్తులు ఏర్పడినప్పుడు ఎదుర్కొనే విధానాలపై జిల్లా విపత్తుల మేనేజిమెంట్ యాక్ట్ 2005, తెలంగాణ రాష్ట్ర విపత్తుల నిర్వహణ ప్రణాళిక ప్రకారం జిల్లా స్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత శాఖలు సమగ్ర సమాచారం ఈనెల చివరిలోపు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారికి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా పరిషత్ సిఈఓ శోభారాణి, స్టేట్ డిజాస్టర్ మేనేజిమెంట్ కోఆర్డినేటరు గౌతమ్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# అనుమానాస్పద లావాదేవీలపై బ్యాంకర్లు దృష్టి సారించాలి



నల్లగొండ, ప్రభాతవార్త ప్రతినిధి: పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బ్యాంకర్లు అనుమానాస్పద లావాదేవీలపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో ఎన్నికల వ్యయనిర్వహణలో భాగంగా ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి గ్రీవెన్స్ కమిటీ సమావేశంలో ఆమె బ్యాంకర్లతో మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా నగదుతో పాటు, ఆభరణాలు, వస్తువులను పంపిణీ చేసేందుకు అవకాశం ఉందని, వీటన్నింటిపై గట్టి నిఘా ఉంటుందని తెలిపారు. ప్రత్యేకించి బ్యాంకుల ద్వారా నిర్వహించే అనుమానాస్పద లావాదేవీలపై బ్యాంకర్లు దృష్టి సారించి వివరాలను తక్షణమే పోలీస్ లేదా జిల్లా స్థాయి కమిటీ దృష్టికి తీసుకురావాలని అన్నారు. అదేవిధంగా ట్రాన్స్‌పోర్ట్, ఎక్సైజ్, ఇన్కమ్ టాక్స్, జిఎస్టి శాఖలు వారి వారి శాఖల ద్వారా నిర్వహించే విధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలని, ఎక్కడైనా నగదు, ఆభరణాలు వస్తువుల వంటి వాటిని పంపిణీ చేస్తున్నప్పుడు అలాంటి వాటిని స్వాధీనం చేసుకొని తక్షణమే జిల్లా స్థాయి గ్రీవెన్స్ కమిటీకి తెలియజేయాలని చెప్పారు. బ్యాంకుల ద్వారా జరిపే లావాదేవీలకు బ్యాంకర్లు తప్పనిసరిగా ఖాతాదారులకు ఆధారాలు ఇవ్వాలని కోరారు. జిల్లా ఎస్పీ చందనా దీప్తి మాట్లాడుతూ బ్యాంకర్లు అనుమానాస్పద లావాదేవీలతోపాటు గూగుల్‌పే, ఫోన్ పే నుండి ఎక్కువ మందికి మొత్తంలో కూపన్లవంటివి ఇవ్వడం చేసినప్పుడు వాటిపై కూడా దృష్టి సారించాలని అన్నారు. అనుమానాస్పద లావాదేవీల పై దృష్టి సారించి ఎప్పటికప్పుడు నివేదికలు పంపించాలని చెప్పారు. ఎక్కడైనా నగదు, మద్యం వంటివి పంపిణీ చేస్తున్నప్పుడు ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి, వి ఎస్ టి బృందాలకు ఫోన్ కాల్ వస్తే తక్షణమే స్పందించాలని కోరారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచందర్, అదనపున ఎస్పీ రాములు నాయక్ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.



## వాహన తనిఖీలు చేపట్టిన జిల్లా ఎస్పీ



నల్లగొండ, ప్రభాతవార్త ప్రతినిధి: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో భాగంగా, ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం, ఓటర్లును ప్రలోభ పెట్టే నగదు, మద్యం మరియు ఇతర వస్తువుల అక్రమ రవాణాకు చెక్ పెట్టడానికి జిల్లా పోలీసు యంత్రాంగం గట్టి నిఘా పెడుతూ ముమ్మర తనిఖీలు చేపడుతున్నామని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. ఈ క్రమంలో ఈ రోజు అనగా తేది. 18.03.2024 నాడు అందాజా 11.30 గం.ల సమయములో మిర్యాలగూడ పట్టణములోని ఈదుల గూడ చౌరస్తా వద్ద డిఎస్పీ, మిర్యాలగూడ రాజ శేఖర రాజు గారి ఆధ్వర్యములో శ్రీ జి. సుధాకర్, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు, మిర్యాలగూడ-1 టౌన్, బి. శ్రీనివాస్, సబ్ - ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు, మరియు ఎస్‌సి-వి సైదులు, పిసిఎస్-జి హుస్సేన్, పి.నాగరాజు మిర్యాలగూడ-1 టౌన్‌ల సంయుక్తంగా వాహానాలను తనిఖీ చేస్తుండగా మిర్యాలగూడ టౌన్ నుంచి కోదాడ వైపు వెళ్తున్న టిఎస్09యుఇ2479 నెంబరు కలిగిన బోలెరో వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా వాహనములో అందాజ అయిదు కోట్ల డెబ్బై మూడు లక్షల రూపాయల విలువ గల బంగారమును రవాణా చేస్తున్నట్లు గమనించి ఫ్లైయింగ్ స్క్వాడ్ ఫిర్యాదు మేరకు ఇట్టి వాహనమును, ముగ్గురు వ్యక్తులను బంగారముతో సహా స్వాధీనములోనికి తీసుకుని విచారణ చేపట్టనైనదని తెలిపారు.

## "ప్రాణాలు పోతున్న - పట్టింపు లేకపాయే"

### వార్త కథనంపై స్పందించిన అధికారులు



మునుగోడు, మార్చి 18, ప్రభాతవార్త: మండలంలోని చీకటిమామిడి గ్రామంలో గత కొద్దిరోజుల క్రితం మిషన్ భగీరథ నీళ్ళ పైప్ లైన్ కోసం కాంట్రాక్టర్ ఆర్ అండ్ బి రోడ్డును ధ్వంసం చేసి రోడ్డు మధ్య భాగంలో పైప్ లైన్ వేసి మరమ్మత్తులు మరవడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రాణాలు పోతున్న పట్టింపు లేకపోయే అనే ప్రత్యేక కథనాన్ని ప్రభాతవార్త ఆదివారం ప్రచురించనైనది. వెంటనే స్పందించిన మిషన్ భగీరథ డిఈఈ రామకృష్ణ వెంటనే స్పందించిన జేసిబి సహాయంతో ధ్వంసమైన రోడ్డుపై కంకర డస్ట్‌తో మరమ్మత్తు చేయించారు. వారం రోజలలోపే కాంక్రీట్‌తో సీసీ వేయిస్తానని తెలిపారు.

## ఇసుక ట్రాక్టర్ సీజ్‌చేసిన పోలీసులు

### వార్త కథనానికి స్పందన..



మిర్యాలగూడ, మార్చి 18 ప్రభాతవార్త : బరితెగించిన ఇసుక మాఫియా పేరుతో సోమవారం వార్త పత్రికల్లో వచ్చిన కథనానికి మిర్యాలగూడ రూరల్ పోలీసులు స్పందించారు. అనుమతులు లేకుండా మిర్యాలగూడ మండలంలోని తక్కెళ్లపాడ్ మూసివాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న శంకర్‌కు చెందిన ట్రాక్టర్‌ను ఎస్ఐ నరేష్ సీజ్ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇసుక తరలింపులో ప్రభుత్వం ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని, అక్రమంగా ఇసుక తరలిస్తే కేసులు నమోదు చేయడంతో పాటు ట్రాక్టర్లను సీజ్‌చేస్తామని హెచ్చరించారు. రెండవసారి పట్టుబడితే పిడియాక్ట్ కేసు నమోదు చేస్తామన్నారు. ఇసుక తరలింపుకు సంబంధించిన సమాచారం తెలిసినట్లయితే గ్రామస్తులు నేరుగా పోలీసులకు, లేదా 100కు సమాచారం అందించాలని కోరారు.